


KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే

# వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 సంచిక : 236 బుధవారం 13 మే 2026 పేజీలు 8 వెల : 05


# అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్ల పూర్తి



- వారం రోజుల్లో వాటిని జీఏడీకి అప్పగిస్తాం
- తుది దశకు ఐఏఎస్ అధికారులు, మంత్రుల బంగళాలు
- అమరావతిలో రైతులకు 98 శాతం ప్లాట్ల కేటాయింపు పూర్తి
- మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

**అమరావతి**

అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్ల నిర్మాణం పూర్తయ్యాయని, వారం రోజుల్లో వాటిని జీఏడీకి అప్పగిస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజధానికి భూములిచ్చిన రైతులకు 98 శాతం ప్లాట్ల కేటాయించాం. ఇంకా కేవలం 674 మందికి మాత్రమే ప్లాట్ల కేటాయింపు చేయాల్సి ఉంది. కేటాయించిన ప్లాట్లలో 89 శాతం రిజిస్ట్రేషన్ కూడా పూర్తయిందని వెల్లడించారు.కోర్టు కేసులు,కుటుంబ వివాదాలు ఉన్న వారికి మాత్రమే ప్లాట్ల కేటాయింపు పెండింగ్ లో ఉందని స్పష్టత ఇచ్చారు. రాజకీయ కుట్రతోనే వైసీపీ రైతుల విషయంలో రాద్ధాంతం చేస్తుందని ఆరోపించారు. రాజధానిలో ప్లాట్ల కేటాయింపులో పాలసీ ప్రకారం నిబంధనలకు అనుగుణంగానే ముందుకెళ్లాం. అమరావతిలో ట్రంక్ రోడ్లు,లే -

మిగతా3లో



## ఆలస్యానికి చెక్..

# రవాణా శాఖ కొత్త ఒరవడి

వాహనాల రిజిస్ట్రేషన్ 24 గంటల్లో పూర్తి

రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి

**అమరావతి**

రాష్ట్రంలో కొత్త వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఇకపై 24 గంటల్లో పూర్తి చేసే విధంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒకప్రకటన విడుదల చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్త వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనవసర జాప్యాలు జరుగుతున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా వేలాది వాహనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇకపై డీలర్ తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసిన అనంతరం, ఫ్యాన్సీ నంబర్ కోరని వాహనాలకు సంబంధించిన దరఖాస్తులను రవాణాశాఖ అధికారులు 24 గంటల్లో పరిశీలించి ఆమోదించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా అధికారులు స్పందించని పక్షంలో, 24 గంటల -

మిగతా3లో




# నీట్ పరీక్ష రద్దు

- సీబీఐ దర్యాప్తునకు ఆదేశం
- త్వరలోనే కొత్త తేదీలు ప్రకటిస్తామన్న ఎన్‌టీఏ
- మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్ష రద్దు చేయాలని ఎన్‌టీఏ నిర్ణయం
- చెల్లించిన ఫీజు రీఫండ్- సీబీఐ దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తామని వెల్లడి

## అసోం సీఎంగా హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకారం



- ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు
- అసోంలో వరుసగా మూడోసారి కొలువుదీరిన ఎన్‌డీఏ ప్రభుత్వం

2

## శబరిమల ఆచారాల్లో సంస్కరణ ు కావాలని ప్రజలు కోరితే- మేము అంగీకరిస్తాం

- శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళల పట్ల వివక్ష కేసులో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు
- ఈ సమస్యకు సామాజిక సంస్కరణలు అవసరమని ప్రజలందరూ ఏకతాటిపైకి వస్తే తాము అంగీకరిస్తామని వెల్లడి





## ప్రధాని అమృత్ కాలం దేశానికి విషంగా మారింది

- నీట్ రద్దుపై రాహుల్ గాంధీ ఫైర్
- నీట్ రద్దుతో 22 లక్షల మంది విద్యార్థుల కలలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన
- ప్రతిసారీ పేపర్ లీక్ మాఫియా శిక్ష లేకుండా తప్పించుకుంటోందన్న రాహుల్

## అత్యధిక మార్కులు సాధించిన

# బీసీ విద్యార్థులకు నగదు బహుమతి

మెమోంటోలతో పాటు సత్కారం

2027లో మెరుగైన ఫలితాలే లక్ష్యం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఎస్‌ఆర్‌ఆర్ ట్రస్ట్ ద్వారా స్కూళ్ల బ్యాగ్‌ల పంపిణీ




**అమరావతి**

బీసీ సంక్షేమ హాస్టళ్లలో చదువుతూ పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత నగదు బహుమతి పంపిణీ చేశారు. అదేవిధంగా మెమోంటోలతో పాటు వారిని సత్కరించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు బీసీ వర్గాలకు మాత్రమే కాకుండా సమాజానికే ఆదర్శం నిలిచారని కొనియాడారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎంజేపీ గురుకులాలు, బీసీ వసతి గృహాల విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు.

- మిగతా3లో



# తెలుగు రాష్ట్రాలకు తాగునీటి విడుదల

- కేఆర్ఎంబీ నిర్ణయం
- ముగిసిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం
- తెలంగాణ, ఏపీ తాగునీటి అవసరాల మేరకు నీటి విడుదలకు నిర్ణయం
- శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకు కుదిరిన అంగీకారం

**హైదరాబాద్**

తెలంగాణ, ఏపీ తాగునీటి అవసరాల మేరకు నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకు కేఆర్ఎంబీ అంగీకారం తెలిపింది. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీలు, తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి

- మిగతా3లో



## బలపరీక్ష వేళ- అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో సీఎం విజయ్ భేటీ

- విజయ్‌కు మద్దతు ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన షణ్ముగం
- బలపరీక్ష నేపథ్యంలో షణ్ముగం, విజయ్ భేటీకి ప్రాధాన్యం

# ముళ్లకంచెకు భయపడేది లేదు

- సరిహద్దుల్లో బంగాల్ బాబ్‌వైర్‌పై స్పందించిన బంగ్లా
- సరిహద్దులో కంచె నిర్మాణంపై బంగాల్ ప్రభుత్వం నిర్ణయం
- స్పందించిన బంగ్లాదేశ్
- సరిహద్దు భద్రత విషయంలో భారత్ మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని వ్యాఖ్య



# ఏపీలోకి టీవీకేపార్టీ.. కాంగ్రెస్‌తో పొత్తు

**తిరుపతి :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ టీవీకే పార్టీ ప్రభంజనం సృష్టించింది.. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచింది. టీవీకేతో కలిసొచ్చే పార్టీలతో కలిసి విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. సినిమాలతో అభిమానులతో మొదలైన విజయ్ ప్రస్థానం.. ఎన్నికల గెలుపు వరకు సాగింది. తమిళనాడులో పార్టీ ప్రారంభించిన రెండేళ్లలోనే తిరుగులేని విజయం సాధించడంతో టీవీకేలో కొత్త జోష్ నింపింది. విజయ్ ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో ఓ ట్రెండ్ సెట్టర్‌గా మారారనే చెప్పాలి.. టీవీకే విజయం దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారి తీసింది.తమిళనాడులో టీవీకే విజయం తర్వాత.. విజయ్ నెక్స్ట్ ప్లాన్ ఏంటి.. దళపతి తమిళనాడుతో ఆగుతారా పొరుగున ఉన్న రాష్ట్రాల్లోకి ఎంట్రీ ఇస్తారా అనే చర్చ మొదలైంది. ముఖ్యంగా విజయ్ కన్ను ఆంధ్రప్రదేశ్‌పై పడిందనే ఊహాగానాలు మొదలయ్యాయి.. టీవీకే అధినేత తమిళనాడు సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని విస్తరించే అవకాశం ఉందంటున్నారు. తమిళనాడు ఎన్నికలకు ముందు నుంచే ఆంధ్రప్రదేశ్ టీవీకే పార్టీ పేరుతో కొందరు సోషల్ మీడియాలో పేజీలు కూడా నడపుతుండటంతో టాక్ మొదలైంది. విజయ్ ముందు తమిళనాడులో స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకు టీవీకే పార్టీని విస్తరిస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి.విజయ్ ఆంధ్రప్రదేశ్‌వైపు రావడానికి కారణాలు చాలానే ఉన్నాయి. తమిళనాడులో విజయ్‌కు యువత నుంచి మంచి ఆదరణ వచ్చింది.. దళితులు, క్రిస్టియన్లు మద్దతు తెలిపారు. ఇక్కడ కూడా అడుగుపెట్టి ఆయా సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే అవకాశం ఉందంటున్నారు. ఏపీలో ముఖ్యంగా తీరప్రాంత జిల్లాలతో పాటుగా యువత, క్రిస్టియన్లు, దళిత ఓటర్లను ఆకట్టుకుంటే బలమైన రాజకీయశక్తిగా ఎదగొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే తమిళనాడుతో పోలిస్తే ఏపీలో క్రిస్టియన్ల సంఖ్య ఎక్కువగా ఉండటం కూడా కలిసొస్తుందంటున్నారు. తమిళనాడు ఫార్ములాను ఫాలో అవుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రస్తుతం ఉన్న పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేకపోలేదంటున్నారు. టీవీకే పార్టీని విస్తరించేందుకు ఆంధ్రప్రదేశ్ మంచి ఆప్షన్ అనే వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే తెలుగు ఇండస్ట్రీ నుంచి, ఇతర రాజకీయ పార్టీల నుంచి వచ్చేవారిని ఏకం చేస్తే ఇంకా ప్లస్ అవుతుందంటున్నారు.అంతేకాదు విజయ్ టీవీకే పార్టీ ఏపీలో కాంగ్రెస్‌తో జతకట్టి ఎన్నికలకు వెళ్లే అవకాశాలు లేకపోలేదనే అభిప్రాయాలు



వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తమిళనాడు సరిహద్దుతో పాటుగా మరికొన్ని చోట్ల టీవీకే అభ్యర్థులకు అవకాశం ఇచ్చి కూటమిగా బరిలోకి దిగే అవకాశాలు కొట్టిపారేయలేం అంటున్నారు. ఏపీ సరిహద్దులోని కొన్ని జిల్లాలపై తమిళనాడు ప్రభావం ఉంటుంది.. మిగిలిన చోట్ల బలపడాలంటే కష్టంగా ఉంటుంది. అందుకే ఏపీలో కాంగ్రెస్‌తో కలిసి ముందుకు సాగితే సక్సెస్ కావొచ్చు అంటున్నారు.

### యానాంలో ఘోర ఓటమి

యానాంలో విజయ్ టీవీకే అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయనే దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. యానాం నియోజకవర్గం కాకినాడ, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల మధ్యలో ఉంది. ఈ నియోజకవర్గంలో తెలుగు ప్రజలు ఎక్కువ. రాజకీయంగా వారి ప్రభావం కూడా ఎక్కువే. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న యానాం నియోజకవర్గంలోని ఓటర్లు విజయ్ టీవీకేకు ఘోర పరాభవాన్ని రుచి చూపించారు. టీవీకే అభ్యర్థి తోట రాజు కేవలం 167 ఓట్లు మాత్రమే సాధించి డిపాజిట్ కూడా పోగొట్టుకున్నారు. టీవీకే అభ్యర్థి కంటే.. నోటాకు 193 ఓట్లు పడటం విశేషం. దీంతో తెలుగు ప్రజలు విజయ్‌కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చారంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.మరోవైపు యానాం అసెంబ్లీ నియోజకవర్గంలో 37,972 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 35,445 మంది అంటే 93.35 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో ఎన్నార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మల్లాడి కృష్ణారావు విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌పై మల్లాడి కృష్ణారావు 4,568 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎమ్మెల్యేగా మల్లాడి కృష్ణారావు ఆరోసారి విజయం సాధించారు.మరోవైపు పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమి విజయానికి హామీలు కూడా ప్రధాన కారణమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మంచినీటి ఏటీఎంలు, అటల్ క్యాంటీన్లు, బాలికలకు ఈ–స్కూటర్లు, స్థానికులకే ఉద్యోగ రిజర్వేషన్లు వంటి హామీలు ఓటర్లను ఆకర్షించాయి. మత్స్యకారులను వెనుకబడిన జాబితాలో చేరుస్తామని ప్రకటించడం కూడా

## అత్యధిక మార్కులు సాధించిన బీసీ విద్యార్థులకు నగదు బహుమతి

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయులు, వార్డెన్లు, అధికారులు, సిబ్బంది, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. బీసీ సంక్షేమ శాఖను రాష్ట్రంలో ఆదర్శ శాఖగా తీర్చిదిద్దడంలో శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున్, ఎంజేపీ సొసైటీ కార్యదర్శి మాధవీలతతో పాటు అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నారని కొనియాడారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నానని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు, ఆహారం, వసతులు అందుబాటులో ఉండటంతో బీసీ వెల్ఫేర్ విద్యాసంస్థలు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయని పేర్కొన్నారు. టెన్త్, ఇంటర్మీడియట్ ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి సవిత తెలిపారు. విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలన్న ఉద్దేశంతో త్వరలో స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. వంట గదుల సామగ్రి కోసం రూ.18 కోట్ల నిధులు ఖర్చు చేశామన్నారు. ఎంజేపీ గురుకులాల శాశ్వత భవనాల నిర్మాణానికి రూ.500 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం ఒక్కో విద్యార్థిపై ఎంజేపీ గురుకులాల్లో రూ.1.50 లక్షలు, బీసీ హాస్టళ్లలో రూ.75 వేల వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాల సంఖ్యను గతంలో 42 నుంచి 109కి పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిదేనని మంత్రి గుర్తుచేశారు. నెల్లూరుకు చెందిన ప్రణీత టెన్త్ లో 589 మార్కులు సాధించినందుకు మంత్రి సవిత అభినందించారు. ఈ సందర్భంగా వేదికపై విద్యార్థిని ఇంగ్లీష్ లో మాట్లాడుతూ, తన విజయంలో ఉపాధ్యాయులతో పాటు తల్లి లక్ష్మీదేవి పాత్ర కూడా ఉందంటూ పేర్కొంది. అదే సమయంలో పక్కనే నిల్చొన్న విద్యార్థిని తల్లి లక్ష్మీదేవి తీవ్ర భావోద్వేగానికి గుర్యయ్యారు. తన కడుపున బిడ్డ ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడుతుండడంతో ఆమె ఆనందభాష్పాలు రాల్చారు. ఎంజేపీలో సెకండ్ ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించి తమ గ్రూపుల్లో మొదటి స్థానంలో నిలిచిన ప్రియాంక(992 మార్కులు, ఎంపీసీ), శైలజా( 989 మార్కులు, బైపీసీ), దీప్తి(969 మార్కులు, ఎంఈసీ), హిమబిందు(981 మార్కులు, సీఈసీ)కు రూ.10 వేలు చొప్పున, ద్వితీయ స్థానంలో నిలిచిన భవానీ(989 మార్కులు, ఎంపీసీ), రాణి(987 మార్కులు, బైపీసీ), నిర్మలాజ్యోతి(966 మార్కులు, ఎంఈసీ), సరస్వతి(975 మార్కులు, సీఈసీ) రూ.5 వేలు చొప్పున నగదు బహుమతిని మెమోంటోలతో పాటు అందజేశారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఎంజేపీ గురుకుల పాఠశాలలకు చెందిన ఆరుగురు విద్యార్థులు టి.సాయిశ్రీ, జె.పవన్ కుమార్, ఎస్.గుణశేఖర్, డి.రీటాసాహితి, కె.యశ్వంత్ కుమార్, జి.షబానాకు రూ.10 వేలు చొప్పున, ద్వితీయ స్థానంలో నిలిచిన 27 మందికి రూ.5 వేల చొప్పున నగదు బహుమతి అందజేశారు. బీసీ హాస్టళ్లకు సంబంధించి టెన్త్ అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురికి రూ.10 వేలు చొప్పున, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎనిమిది మందికి రూ.5 వేల చొప్పున అందజేశారు. ఇంటర్ లో సెకండియర్ లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఆర్సీ, ఎంఈసీ గ్రూపుల్లో అత్యధిక మార్కులతో నిలిచిన అయిదుగురి విద్యార్థులకు రూ.10 వేలు చొప్పున, ద్వితీయ స్థానంలో నిలిచిన మరో అయిదుగురికి రూ.5 వేల చొప్పున నగదు బహుమతి అందజేశారు. వారందరికీ మెమోంటోలు, సర్టిఫికెట్లతో పాటు మంత్రి తన తండ్రి పేరిట నిర్వహిస్తున్న ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా స్కూల్ బ్యాగ్‌లను ఉచితంగా అందజేశారు.

## ఆలస్యానికి చెక్.. రవాణా శాఖ కొత్త ఒరవడి

-మొదటిపేజీ తరువాయి

అనంతరం రిజిస్ట్రేషన్ స్వయంచాలకంగా ఆమోదం పొందినట్లుగా పరిగణించే విధానాన్ని ప్రభుత్వం తసుకువస్తోందన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, సెలవు దినాల్లో కూడా ఆన్లైన్ విధానంలో ఆమోదాలు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. రవాణాశాఖ రూపొందించిన కొత్త విధానానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి తీసుకురానున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

## అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్ల పూర్తి

-మొదటిపేజీ తరువాయి

అవుట్ రోడ్లు,ఇతర నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అమరావతిలో అధికారులు,ఉద్యోగుల కోసం 4026 ఇళ్లను నిర్మిస్తున్నాం. ఆలిండియా సర్వీస్ అధికారుల భవనాలు, మంత్రుల బంగళాలు తుది దశకు చేరుకున్నాయి...ఈ నెలాఖరుకు కొన్ని ఇళ్లను వచ్చే నెలాఖరుకు మిగిలిన భవనాలు ప్రభుత్వానికి అందజేస్తాం..అలాగే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ -- డి భవనాల అంతర్గత పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. ల్యాండ్ పూలింగ్ కు రైతులు ముందుకు రాని చోట్ల తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే ల్యాండ్ అక్విజిషన్ నోటిఫికేషన్ ఇచ్చినట్లు మంత్రి నారాయణ తెలిపారు...ఇప్పటికీ ఆయా రైతులను ల్యాండ్ పూలింగ్ కు రావాలని కోరుతున్నామన్నారు...కొంతమంది ముందుకు వస్తున్నప్పటికీ మరికొంత మంది ఇష్టపడటం లేదన్నారు.అయితే కొంతమంది కోర్టును ఆశ్రయించారని..కోర్టు ఎలా నిర్ణయిస్తే దాని ప్రకారం ముందుకు వెళ్తామని స్పష్టం చేసారు.

# పరుగులు పెడుతున్న అమరావతి

**విజయవాడ :** అమరావతి రాజధాని నిర్మాణ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి తొలి దశ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉంది ప్రభుత్వం. ఒక రూపం తీసుకువచ్చి ఎన్నికలకు వెళ్లాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఓటమి వచ్చిన తర్వాత అమరావతి పునర్నిర్మాణంపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అమరావతిని ప్రపంచ నగరాల్లో ఒకటిగా నిలపాలన్నది చంద్రబాబు ఆలోచన. ఆ వ్యూహానికి తగ్గట్టు పనులు జరుగుతున్నాయి. అయితే ఇప్పటివరకు రాష్ట్రస్థాయిలోనే అమరావతిపై చర్చ జరిగేది. కానీ ఇప్పుడు జాతీయ స్థాయిలో సైతం అమరావతిపై చర్చ జరుగుతోంది. దేశంలోని ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, జర్నలిస్టులు ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో జాతీయస్థాయిలో విస్తృత ప్రచారం జరుగుతోంది అమరావతి నిర్మాణంలో సాంకేతిక అంశాలను జోడిస్తోంది ప్రభుత్వం. ప్రధానంగా గ్రిడ్ తరహా డిజైన్, కృష్ణానది తీరాన అభివృద్ధి చెందుతున్న జోనల్ సిస్టం ఇప్పుడు ప్రచారంలోకి వస్తోంది. ప్రముఖ యూట్యూబర్ రాజన్ సింగ్ అమరావతి పనులపై రూపొందించిన వీడియో విపరీతంగా వైరల్ అవుతోంది. దేశ ప్రజలను ఆకర్షిస్తోంది. కేవలం సంక్షేమ పథకాలు కాదు.. శాశ్వతమైన మౌలిక సదుపాయాల కల్పన ప్రాధాన్యతను అమరావతి నిరూపిస్తోందని ఈ వీడియో చూసిన వారు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు ఏపీలో సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే.. సెల్ఫ్ ఫైనాన్స్ సిటీగా అమరావతిని రూపుదిద్దుతున్నారు. ఇప్పటికే ప్రతిష్టాత్మక యూనివర్సిటీలు, ప్రపంచ స్థాయి విద్యాసంస్థల క్యాంపస్లు అమరావతిలో నెలకొల్పుతున్నారు. ఇదే విషయాన్ని చెబుతున్నారు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు.ప్రస్తుతం ఎండలకు తీవ్రత అధికంగా ఉంది.



అమరావతి చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అయితే ఈ ఎండల్లో సైతం అమరావతి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మరోవైపు ఎండలను కూడా లెక్క చేయకుండా జాతీయస్థాయి ఇన్ఫ్లుయెన్సర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి.. అక్కడ జరుగుతున్న అద్భుతమైన మౌలిక వసతుల కల్పనను రికార్డ్ చేస్తున్నారు. అత్యాధునిక రవాణా సౌకర్యాలు, విశాలమైన రహదారులు, పక్కాగా విభజించిన నివాస, వాణిజ్య జోన్లను చూసి ఇండియాలోనే అద్భుత నగరం అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. రాబోయే తరాలకు ఒక ఆదర్శప్రాయమైన మోడల్ అవుతుందని ఎక్కువమంది కామెంట్స్ చేస్తున్నారు. జాతీయ మీడియాలో సైతం ప్రత్యేక కథనాలు వస్తున్నాయి. తద్వారా అమరావతిలో పెట్టుబడులు పెడుతున్న ప్రైవేటు సంస్థలు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

# విశాఖకు ఇన్నర్ రింగ్ రోడ్...

**విశాఖపట్టణం :** విశాఖ నగరాన్ని రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కిలోమీటర్ల మేర సెమీ రింగురోడ్డు నిర్మించనున్నారు. భోగాపురం విమానాశ్రయానికి ఏడు కనెక్టింగ్ రోడ్లు, బీచ్ కారిడార్‌తో పాటు రూ.14 వేల కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఉత్తరాంధ్రను ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుస్తూ ఆర్థిక కారిడార్‌ను బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చెబుతోంది.విశాఖ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించడానికి రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కిలోమీటర్ల పొడవైన సెమీ రింగురోడ్డును ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ఈ నెలాఖరు నాటికి సిద్ధం కానుంది. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే.. నగరం మధ్యలోకి భారీ వాహనాలు రాకుండా నేరుగా హైవేలకు అనుసంధానం అయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా నగర శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి.నిర్మాణంలో ఉన్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రాధాన్యతనిస్తూ.. దానికి ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు రోడ్ల నిర్మాణం పూర్తి కాగా.. మిగిలినవి తుది దశలో ఉన్నాయి. విశాఖ నగరం నుంచి భోగాపురం వరకు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా ప్రత్యేక బీచ్ కారిడార్‌ను కూడా ప్రతిపాదించారు. ఇది పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడమే కాకుండా సముద్ర తీర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు దోహదపడుతుంది.నగరవాసుల ప్రాథమిక అవసరాలను తీర్చేందుకు రూ.14 వేల కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే విశాఖలోని 95 శాతం ఇళ్లకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. అలాగే మాస్టర్ ప్లాన్ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన 90 శాతం వినతులను అధికారులు పరిష్కరించారు. ఉత్తరాంధ్రను ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మార్చడమే లక్ష్యంగా.. విశాఖ ఎకనామిక్ కారిడార్‌ను బలోపేతం చేస్తూ ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్ రంగాలకు పెద్దపీట వేస్తున్నారు. ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు విశాఖను గ్లోబల్ సిటీగా మార్చడంలో కీలక పాత్ర పోషించనున్నాయని

# సిద్ధమైన కృష్ణాజలాల ప్రాజెక్టు

**విజయవాడ :** ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలోని కిడ్నీ బాధిత గ్రామాలకు స్వచ్ఛమైన కృష్ణా జలాలను అందించే ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. సుమారు 15 తండాల్లోని 57 వేల మంది జనాభాకు ప్రతిరోజూ 22 లక్షల లీటర్ల నీటిని అందించేలా కుదప సంపు నుంచి పైప్‌లైన్ నిర్మించారు. గత పదేళ్లుగా కిడ్నీ వ్యాధులతో వందలాది మంది మరణించిన ఈ ప్రాంతంలో.. సురక్షిత నీటి సరఫరా ద్వారా వ్యాధులను అరికట్టడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా.. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు దీనిని అధికారికంగా ప్రారంభించనున్నారు.ఎన్టీఆర్ జిల్లాలోని ఎ కొండూరు మండలం అంటేనే కిడ్నీ వ్యాధులకు నిలయంగా మారిపోయిన దుస్థితి. ఇక్కడి భూగర్భ జలాల్లో ఉన్న ఫ్లోరైడ్, ఇతర రసాయనాల కారణంగా వందలాది మంది గిరిజనులు కిడ్నీ వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ కిడ్నీ మరణాల పరంపరకు అడ్డుకట్ట వేయాలంటే సురక్షితమైన మంచినీటి సరఫరా ఒక్కటే మార్గమని దశాబ్ద కాలంగా బాధితులు మొరపెట్టుకుంటున్నారు. ఎట్టకేలకు ఈ ప్రాంత వాసుల కల నెరవేరుస్తూ.. కృష్ణా నది జలాలను తరలించే ప్రాజెక్టు నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం రికార్డు సమయంలో పూర్తి చేసింది, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలోనే ఈ మండలంలో సుమారు 250 మందికి పైగా కిడ్నీ వ్యాధులతో మరణించారని గణాంకాలు చెబుతున్నాయి. ప్రాజెక్టు పనులు అప్పట్లో మందకొడిగా సాగడంతో కిడ్నీ బాధితుల వెతలు తీరలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా గుర్తించి ఆఖరి దశలో ఎదురైన సాంకేతిక సమస్యలను పరిష్కరించింది. కుదప సంపు నుంచి పది కిలోమీటర్ల పొడవైన భారీ పైప్‌లైన్ ద్వారా కృష్ణా జలాలను ఎ.కొండూరు మండలానికి తరలిస్తున్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని నిల్వ చేసేందుకు తండాల్లో ఉన్న 44 పాత ట్యాంకులను పునరుద్ధరించడంతో పాటు కొత్తగా మరో 12 ట్యాంకులను నిర్మించారు. మొత్తం 56 ట్యాంకుల ద్వారా గిరిజన తండాల్లోని ఇంటింటికీ నీటిని పంపిణీ చేయనున్నారు. ప్రారంభంలో కొత్తగా నిర్మించిన నాలుగు ట్యాంకులకు నీరు ఎక్కకపోవడంతో కొంత ఆందోళన నెలకొన్నప్పటికీ అధికారులు శక్తివంతమైన మోటార్లను ఏర్పాటు చేసి ఆ సమస్యను అధిగమించారు. ప్రస్తుతం ట్రయల్ రన్‌లో భాగంగా గ్రామాలకు నీటిని విడుదల చేస్తున్నారు.అయితే ప్రస్తుత ప్రాజెక్టు సామర్థ్యంపై ప్రజల నుంచి కొన్ని విన్నపాలు అందుతున్నాయి. రోజుకు 57 వేల మందికి తలసరి 50 లీటర్ల చొప్పున 22 లక్షల లీటర్లను పంపింగ్ చేసేలా ఈ లైన్‌ను రూపొందించారు. కానీ ప్రజల అవసరాలు వంద లీటర్లకు పైగా ఉండటంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల కొందరు మళ్లీ పాత బోర్ల నీటినే వాడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం 22 లక్షల లీటర్ల పరిమితిని దాటి అదనపు నీటిని అందించేందుకు ఎ.కొండూరుకు మరో ప్రత్యేక పైప్‌లైన్ వేసేలా కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేస్తోంది. ఈ ప్రాజెక్టును శనివారమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ.. ఆయన టూర్ రద్దవటంతో మరో ముహూర్తానికి వాయిదా పడింది. త్వరలోనే ఈ ప్రాజెక్టును ప్రజలకు పూర్తిస్థాయిలో అంకితం చేయనున్నారు.సాంకేతిక సమస్యలను పరిష్కరించింది. కుదప సంపు నుంచి పది కిలోమీటర్ల పొడవైన భారీ పైప్‌లైన్ ద్వారా కృష్ణా జలాలను ఎ.కొండూరు మండలానికి తరలిస్తున్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని నిల్వ చేసేందుకు తండాల్లో ఉన్న 44 పాత ట్యాంకులను పునరుద్ధరించడంతో పాటు కొత్తగా మరో 12 ట్యాంకులను నిర్మించారు. మొత్తం 56 ట్యాంకుల ద్వారా గిరిజన తండాల్లోని ఇంటింటికీ నీటిని పంపిణీ చేయనున్నారు. ప్రారంభంలో కొత్తగా నిర్మించిన నాలుగు ట్యాంకులకు నీరు ఎక్కకపోవడంతో కొంత ఆందోళన నెలకొన్నప్పటికీ అధికారులు శక్తివంతమైన మోటార్లను ఏర్పాటు చేసి ఆ సమస్యను అధిగమించారు. ప్రస్తుతం ట్రయల్ రన్‌లో భాగంగా గ్రామాలకు నీటిని విడుదల చేస్తున్నారు.అయితే ప్రస్తుత ప్రాజెక్టు సామర్థ్యంపై ప్రజల నుంచి కొన్ని విన్నపాలు అందుతున్నాయి. రోజుకు 57 వేల మందికి తలసరి 50 లీటర్ల చొప్పున 22 లక్షల లీటర్లను పంపింగ్ చేసేలా ఈ లైన్‌ను రూపొందించారు. కానీ ప్రజల అవసరాలు వంద లీటర్లకు పైగా ఉండటంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల కొందరు మళ్లీ పాత బోర్ల నీటినే వాడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం 22 లక్షల లీటర్ల పరిమితిని దాటి అదనపు నీటిని అందించేందుకు ఎ.కొండూరుకు మరో ప్రత్యేక పైప్‌లైన్ వేసేలా కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేస్తోంది. ఈ ప్రాజెక్టును శనివారమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ.. ఆయన టూర్ రద్దవటంతో మరో ముహూర్తానికి వాయిదా పడింది. త్వరలోనే ఈ ప్రాజెక్టును ప్రజలకు పూర్తిస్థాయిలో అంకితం చేయనున్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**- ఆంజనేయ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు**






సింహాద్రిపురం కదిలించే వార్త మే 12 సింహాద్రి పురం మండలం నిడివెల్ల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం లో మంగళవారం హనుమ జయంతి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది ఆలయ అర్చకులుమధుసూదన్ శర్మ ముందుగా స్వామివారికి గణపతిపూజ పుణ్యహవాచనం పంచామృత అభిషేకపూజ సిందూర అభిషేక పూజ నాగమల్లి తోరణం వడమాల తులసి నాగమల్లి తదితర పూజలను నిర్వ హించారు ఆలయం చుట్టూ స్వామివారి పల్లకి సేవ తదితర కార్యక్రమాలను నిర్వ హించారు గంగిరెడ్డి రామాంజులరెడ్డి అమృత లక్ష్మీ దంపతులు పామీశెట్టి రమేశ్ లక్ష్మీదేవి దంపతుల ఆధ్వర్యం లో పూజాది.కార్యక్రమాలు నిర్వహించారు 5 రకాల ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేసారు కార్యక్రమం లో ఆలయ ధర్మకర్త సాకం లక్ష్మీనారాయణరెడ్డి దంపతులు చిన్న కమలనాథరెడ్డి దంపతులు పాల్గొన్నారు నిడివెల్ల సింహాద్రి పురం హిమంకుంట్ల కసనూరు అగ్రహారం తదితర గ్రామాల భక్తులు పాల్గొన్నారు సింహాద్రి పురం లో సింహాద్రి పురం ఏడుబిల్లల బాయి సమీపం శ్రీ ఆంజనేయస్వామి ఆలయం లో హనుమ జయంతివైభవంగా జరిగింది అర్చకులు గోపాల కృష్ణ శర్మ ఆధ్వర్యం లో స్వామి వారికి పంచామృత తదితర అభిషేక పూజలు భక్తులకు తీర్థ ప్రసాద పంపిణీ జరిగింది అల్పాహారం అన్నప్రసాద వితరణ జరిగింది. స్వామి వారిని సాయింత్రం మినీ ట్రాక్టర్ లో బ్యాండు మేళాలు దప్పువాయిద్యాల నడమ గ్రామోత్వం నిర్వ హించారు కోలాటం టీచర్ సుమలత ఆధ్వర్యం లో బాలబాలికలు కోలాట ప్రదర్శనం నిర్వ హించారు శివాలయం సమీపం పురాతన ఆంజనేయ స్వామి ఆలయం లో హన్మజయంతిని అర్చక స్వామి శ్రీనివాస శర్మ ఆధ్వర్యం లో స్వామివారికి పంచామృత అభిషేక పూజలు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు మండలం లోని పలు గ్రామాలలో కూడా హనుమ జయంతి నీ నిర్వ హించారు

# హనుమంతుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**- వెంకటాపురం గ్రామంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు:**

**- స్వామివారిని దర్శించుకున్న భూమిరెడ్డి ఉమాదేవి**



పులివెందుల రూరల్ కదిలించే వార్త మే 12

పులివెందుల మండలం వెంకటాపురం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని, తెలుగు దేశం పార్టీ యువ నాయకులు పోతుల జ్ఞానేశ్వర్ నాయుడు సాదర ఆహ్వానం మేరకు, ముఖ్య అతిథిగా భూమిరెడ్డి ఉమాదేవి గ్రామానికి విచ్చేసి అంజనీపుత్రుడిని దర్శించుకున్నారు.అనంతరం ఆమె స్థానిక ఆంజ నేయ స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి, భక్తిశ్రద్ధ లతో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా భూమిరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూబలం, బుద్ధి, విద్యను ప్రసాదించే ఆ హనుమంతుని కృపాకటాక్షాలు వెంకటాపురం గ్రామ ప్రజలందరిపై ఉండాలని మనసారా కోరుకుంటున్నాను. రామభక్తుడైన హనుమంతుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి సేవలో వైసిపి నాయకులు

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్ మనోహర్ రెడ్డి**





పులివెందుల కదిలించే వార్త మే 12

పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న మార్కెట్ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత శోభాయ మానంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి పంచామృత అభిషేకం ఆకు పూజ సహస్రనామార్చన తదితర పూజ కార్యక్రమాలు అనంతరం రామదూత హనుమంతుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు పులివెందుల మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి లు ఇతర వైసిపి నాయకులు హాజరుకాగా ఆలయ నిర్వహణ ఘనస్వాగతం పలికిఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతి పర్వదినాన స్వామివారికి పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందని అదేవిధంగా రానున్న రోజుల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేసి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మహా కుంభాభిషేక పూజలో ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డి

**- ఆలయ నిర్వాహకులు ఎంపీకి ఘన స్వాగతం**






చక్రాయపేట కదిలించే వార్త మే 12:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ గండి వీరాంజనేయ స్వామి ఆలయం సరికొత్త శోభను సంతరించుకుంది.

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ పునర్నిర్మాణ పనుల అనంతరం నిర్వహించిన మహా కుంభాభిషేకం అత్యంత వైభవంగా,శాస్త్రోక్తంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్.అవినాష్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో సుమారు 26 కోట్ల రూపాయల భారీ నిధులతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దరని ?ప్రధాన ఆలయంతో పాటు,రాజగోపురాలు మరియు భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను అత్యంత ఆకర్షణీయంగా నిర్మించారని ఎంపీ అవినాష్ రెడ్డి తెలిపారు.

**రాష్ట్ర ప్రజలందరూ ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలిసిమెలిసి జీవించాలని,**

గండి ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నానని కడప ఎంపీ వై.ఎస్.అవినాష్ పేర్కొన్నారు.రేపటి నుండి భక్తులందరికీ ప్రధాన ఆలయంలోని మూలవిరాట్ దర్శనం పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని ఆలయ అధికారులు వెల్లడించారు.?ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హోమాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.హనుమాన్ జయంతి సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో గండి క్షేత్రం కిక్కిరిసిపోయింది.పునర్నిర్మితమైన గండి క్షేత్రం ఇప్పుడు సరికొత్త శోభతో అలరారుతోంది.ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక పరంగా కూడా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని స్థానికులు భావిస్తున్నారు.

## రామదూత హనుమంతునికి విశేష పూజలు

**- ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**



పులివెందుల కదిలించే వార్త మే 12

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పులివెందుల టు కదిరి మార్గాన కంకర మిల్లు వద్ద కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ నిర్వాహకులు షరీఫ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ఆకు పూజ తదితర కైకర్యాల పూజ కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. వాటిలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు షరీఫ్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామివారి అనుగ్రహంతో భక్తుల సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి ఆలయ వార్షికోత్సవం అత్యంత ఘనంగా విశేష పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.

### ఆలయ అభివృద్ధికి సహకరించండి

అభయ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి భక్తులు వస్తురూపమైన ధన రూపేనా సహాయ సహకారాలు అందించిన వారికి ఆలయ ప్రాంగణంలో శిలాఫతకాలు అంతేకాకుండా స్వామివారి కార్యక్రమాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, ఆలయ గాలిగోపురం ధ్వజస్తంభం తదితర ఆలయ అభివృద్ధి పనులకు భక్తులు సహకరించాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదాన ప్రసాదాలు భక్తులకు అందజతెలిపారు.సహకరించు దాతలు ఆలయం వద్ద నిర్వాహకులు సంప్రదించాలని తెలిపారు.

## గండి క్షేత్రంలో సతీసమేతంగా మహాకుంభాభిషేక పూజల్లో పాల్గొన్న బీటెక్ రవి





చక్రాయపేట కదిలించే వార్త మే 12

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు గండి క్షేత్రంలో అత్యంత వైభవంగా జరిగిన మహాకుంభాభిషేక మహోత్సవంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)మ మరియు పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేక కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో వెంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.గండి క్షేత్రం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగగా, బీటెక్ రవి అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## శాస్త్రోక్తంగా హనుమాన్ జయంతి వేడుకలు



పులివెందుల రూరల్ కదిలించే వార్త మే 12

హనుమాన్ జయంతి పండుగ శుభసందర్భముగా పులివెందులలో స్వయంభుగా వెలసిన అతి ప్రాచీనమైన శ్రీ తూర్పు వీరాంజనేయ స్వామి దేవస్థానము నందున వీరేష్ స్వామి అధ్వర్యంలో మంగళవారము ప్రాతఃకాలము 4.00 గంటలకు స్వామి వారికి సుప్రభాతసేవ,విశేష పంచామృ తాభిషేకం, సింధూర అభిషేకము, ఆకుపూజలు, సింధూర అర్చనలు,వాహన పూజలు,మరియు తదితర విశేష పూజలు జరిగాయి..ఆలయ భక్తబృందం కమిటీ వారు భక్తులకు మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

## గండి క్షేత్రంలో ఆలయ జీర్ణోదరణ, మహా కుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి.




గండి వదిలించే వార్త మే 12 గండి క్షేత్రంలో జరుగుతున్న ఆలయ జీర్ణోదరణ, మహా కుంభాభిషేక కార్యక్రమంలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పాల్గొనగా పూర్ణకుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు. తదనంతరం ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు పాల్గొని, ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలియజేశారు. తదనంతరం ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో 26 కోట్ల రూపాయలతో గండి క్షేత్రాన్ని అభివృద్ధి చేయడం సంతోషంగా ఉంది అన్నారు.రెండేళ్ల క్రితమే నూతన ఆలయం పూర్తయినప్పటికీ పలు కారణాలతో ప్రారంభానికి నోచుకోలేదు.ప్రధాన ఆలయంతోపాటు రాజగోపురాలు అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.రేపటినుండి భక్తులకు ఆంజనేయస్వామి మూల విరాట్ దర్శనం భక్తులకు అందుబాటులో ఉంటుంది అన్నారు.26 కోట్లు వెచ్చించి ఆలయ అభివృద్ధికి సహకరించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆంజనేయస్వామి భక్తుల తరఫున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం అని తెలియజేశారు.

# నర్సుల సేవలు అమూల్యం, వెలకట్టలేనివి.

**- ప్రజల ప్రాణాలు కాపాడే దేవదూతలు, ప్రాణదాతలు, ఆరోగ్య మాతలు.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**

వేంపల్లె కదిలించే వార్త మే 12 నర్సుల సేవలు అమూల్యం,వెలకట్టలేనివని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ చేస్తున్న సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ నాగమణిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, అటువంటి ఆరోగ్యాన్ని ప్రజలకు అందించేవారు డాక్టర్లతో పాటు నర్సులని అన్నారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని,హుందాతనాన్ని తీసుకొచ్చిన స్వర్గీయ ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజును అంతర్జాతీయ నర్సుల దినోత్సవం గా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో 1965 నుంచి జరుపుకుంటున్నారని తులసిరెడ్డి వివరించారు. ఆరోగ్య రక్షణలో నర్సులు అందించే తోడ్పాటును గుర్తుకు చేసుకోవడం ఈరోజు ముఖ్య ఉద్దేశం అన్నారు. కోవిడ్ సమయంలో నర్సులు అందించిన సేవలు ప్రశంసనీయం. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజల ప్రాణాలను కాపాడే దేవదూతలు, ప్రాణదాతలు, ఆరోగ్య మాతలు నర్సులు అని తులసి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి శ్రీమతి నర్రెడ్డి అలివేలమ్మ,కాంగ్రెస్ జిల్లా



ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం,పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, వేమా రాజా, వేమయ్య గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత వ్యవసాయశాఖ అధికారి అశ్వర్థనారాయణ రెడ్డి గుండెపోటుతో మృతి.




-పులివెందుల కదిలించే వార్త మే 12

పులివెందుల నియోజకవర్గం లో వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసి, రైతులకు ఎన్నో రకాలుగా సేవలశీదించిన అంకాలమ్మగూడూరు గ్రామానికి చెందిన జంబుల అశ్వర్థనారాయణరెడ్డి ఈరోజు ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. 76 సంవత్సరాల వయసు గల అశ్వర్థనారాయణరెడ్డి కొన్ని దశాబ్దాల పాటు వ్యవసాయ శాఖలో ఉత్తమ అధికారిగా విశేష సేవలశీదించి రైతుమిత్రగా పేరుతెచ్చుకున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బైపాస్ రోడ్ లోని చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీలో ఆయన స్వగృహంలో మృతదేహాన్ని ఉంచారు. విదేశాలలో ఉన్న ముగ్గురు కుమార్తెలు వచ్చిన అనంతరం గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తారని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మంచికిమారుపేరుగా, నియోజకవర్గంలోని రైతులందరికీ సుపరిచితుడుగా, ఉత్తమ వ్యవసాయఅధికారిగా అందరి మన్ననలు చూరగొన్న అశ్వర్థనారాయణ రెడ్డి ఆకస్మికమృతి పట్ల వారి కుటుంబసభ్యులు, రైతునాయకులు, పెన్షనర్ల సంఘం నాయకులు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# విష్ణు ప్రీతంరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పలి పుల్లయ్య**



కడప మే 12 కదిలించే వార్త

కాంగ్రెస్ పార్టీ మాజీ నగర అధ్యక్షుడు,యంగ్ డేరింగ్ డైనమిక్ యువ నాయకుడు విష్ణు ప్రీతం రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెప్పలి పుల్లయ్య ఆయన స్వగృహంలో కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అలాగే పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్ప గుచ్ఛం ఇచ్చి,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రీతం రెడ్డి మాట్లాడుతూ తనకు పలురకాలుగా శభకాంశలు తెలిపిన తన అభిమానులకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహులు,విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో ఆలయ జీర్ణోదారణ మహా కుంభాభిషేకంలో పాల్గొన్న ప్రముఖులు.



గండి కదిలించే వార్త మే 12 ప్రముఖ పుణ్యక్షేత్రం గండి ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. సుమారు 28.5 కోట్ల రూపాయల భారీ వ్యయంతో పునర్నిర్మించిన గండి వీరాంజనేయ స్వామి ఆలయ మహా కుంభాభిషేక మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మే 8వ తేదీన అంకురార్పణతో ప్రారంభమైన ఈ వేడుకలు, ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనున్నాయి. నేడు హనుమజ్జయంతి కావడంతో గండి క్షేత్రం భక్తజన సంద్రమైంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ మూలమూర్తికి అర్చకులు సహస్ర కలశాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ అపురూప ఘట్టాన్ని కళ్లారా వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ మహా



కుంభాభిషేక ఉత్సవాల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న మంత్రి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, టీడీపీ జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య, బద్వేల్ టీడీపీ ఇన్‌ఛార్జ్ రితేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు





సింహాద్రిపురం, కదిలించే వార్త మే 12: సింహాద్రిపురంలోని ఏడు బిళ్ళల బావి సమీపంలో వెలసిన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమజ్జయంతి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ మూర్తిని మినీ ట్రాక్టరుపై అందంగా అలంకరించి,గ్రామ వీధుల్లో వైభవంగా ఊరేగించారు. ఈ గ్రామోత్సవంలో ఎల్లనూరు చిన్నారులు చేసిన కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల లయబద్ధమైన కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో సింహాద్రిపురం మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు భారీగా ప్రసాద వినియోగం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# హనుమంతుడు కార్యసాధకుడు, బుద్ధిశాలి .

**- తులసి రెడ్డి.**

వేంపల్లె కదిలించే వార్త మే 12 హనుమంతుడు కార్యసాధకుడు, బుద్ధిశాలి , జ్ఞాననిధి అని తులసి రెడ్డి కీర్తించారు. మంగళవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు హనుమజ్జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ పరాశర సంహిత ప్రకారము వైశాఖ బహుళ దశమి నాడు హనుమంతుడు వానరవీరుడైన కేసరికి, వానరకాంత అంజనీ దేవి రూపంలో ఉన్న అప్సరస పుంజికస్థలకు వాయుదేవుని అనుగ్రహంతో, శివుని తేజస్సుతో జన్మించాడని అన్నారు. ఆంజనేయుడు మహాబలవంతుడు. మహా పండితుడు. గాలిలో పక్షి కంటే వేగంగా ప్రయాణించ గలడు. పర్వతాలను కదిలించగలిగే శక్తి కలవాడు. సందర్భాన్ని బట్టి శరీరాన్ని పెద్దదిగా, చిన్నదిగా చేయగలవాడు. ధైర్యానికి ప్రతీక. శక్తి సామర్థ్యాలకు ప్రతిరూపం. పరాక్రమశాలి. శ్రీరామచంద్రుని నమ్మిన బంటు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంజనేయుడు లేకుంటే రామాయణమే లేదు అన్నారు తులసి రెడ్డి. ఆంజనేయుని గుణగణాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం అనుసరణీయం మార్గదర్శకం స్ఫూర్తిదాయకం



# నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి

**- అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్**

కడప మే 12 కదిలించే వార్త

దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో రాజస్థాన్ కొన్ని రాష్ట్రాలలో జరిగిన పేపర్ లీకేజీ ఘటన అత్యంత దురదృష్టకరమని, ఇది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ కడప లోని రాయలసీమ ప్రాంతీయ కార్ యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలకు హాజరవుతుంటే, కొందరు అక్రమ మార్గాల్లో పేపర్లు లీక్ చేసి విద్యా వ్యవస్థను అవమానపరుస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు విద్యార్థుల్లో నిరాశ, ఆందోళన మరియు అన్యాయం భావనలను పెంచుతున్నాయని తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో నిష్పక్షపాత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి పాల్పడిన అధికారులు, మధ్యవర్తులు మరియు సంబంధిత ముఠాలపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతా చర్యలు మరింత బలోపేతం చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా




ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ రెడ్డి, రాయలసీమ కన్వీనర్ నరేంద్ర పాల్గొన్నారు.

# ఉర్దూ అకాడమీ పుస్తకావిష్కరణలో మైనారిటీ నేతలు



**పులివెందుల రూరల్ కదిలించే వార్త మే 12**

రాయచోటి లోని ఉర్దూ అకాడమీ నందు మంగళవారం నిర్వహించినటువంటి ఉర్దూ అకాడమీ పుస్తకావిష్కరణలో మైనారిటీ నేతలు పుస్తకావిష్కరణ నిర్వహించారు. మంగళవారం రాయచోటి లోని ఉర్దూ షాదిఖానా నందు నిర్వహించిన "ఆవో ఉర్దూ సీఖే సమ్మర్ క్యాంప్ " కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ ఫరూక్ శుబ్లీ, వైస్ ఛైర్మెన్ పఠాన్ ఖాదర్ ఖాన్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం రోడ్డు రవాణా శాఖ మంత్రి తమ్ముడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డితో కలిసి ఉర్దూ అకాడమీ పుస్తకాన్ని ఆవిష్కరణ చేసి సభ నందు మైనారిటీ యొక్క ఉద్దేశలను తెలుపుతూ మైనారిటీ మత పెద్దలు, ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదర సోదరీమణులు అలాగే ఉర్దూ అభ్యసించే విద్యార్థులు మరియు మైనార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు

# శోభాయాత్రలో ముస్లిం సోదరుల సేవలు

**- తుగుట్ల మధు యువసేన ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు మజ్జిగ పంపిణీ**



పులివెందుల కదిలించే వార్త మే 12 పులివెందులలో హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరణనుచుకొని నిర్వహించిన శోభాయాత్రలో హిందువుల ఆధ్యాత్మిక ఆలోచనలకు సహకరిస్తూ తెదేపా నాయకుడు తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు మజ్జిగ పంపిణీతో భక్తి భావ సేవలు అందించారు. వివరాల్లోకి వెళితే పులివెందులలో హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని హనుమాన్ శోభాయాత్ర వైభవంగా సాగగా పట్టణ



పరిధిలో హిందూ సోదరులు అధిక సంఖ్యలో తరలిరాగా శోభాయాత్ర మొత్తం కాషాయమయం కాగా జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో భక్తులు హోరెత్తించారు అయితే మతసామరస్యం వెల్లువిరిసేలా తెదేపా నాయకుడు తగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులు శోభాయాత్రకు తరలివచ్చిన ప్రజలకు మజ్జిగ, మంచినీరు మరియు పానకం వంటి వాటిని పంపిణీ చేసి కులం మతం తేడా లేదు, జాతి వర్ణ విభేదాలకు మా పట్టణంలో తావు లేదు, మతసామరస్యానికి మేమే ఆదర్శం అంటూ దేవుడు ఎవరైనా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షను ప్రతిబింబిస్తూ వారు అందించినటువంటి సేవలను పలువురు ప్రశంసించారు.

# ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట.



వేంపల్లె కదిలించే వార్త మే 12

వేంపల్లె మండలం అయ్యవారిపల్లి గ్రామం లో శ్రీ గంగమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో సతీసమేతంగా పూజల్లో పాల్గొన్న బీటెక్ రవి. మాగళవారం నూతన విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) మరియు పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి లు సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వారు గంగమ్మ తల్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేక కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండి ఆలయ మహా కుంభాభిషేక ఏర్పాట్లపై కమీషనర్ ఆగ్రహం.



గండి కదిలించే వార్త మే 12 గండి వీరాంజనేయ స్వామివీరాంజనేయ స్వామి ఆలయంలో జరుగుతున్న మహా కుంభాభిషేకం ఏర్పాట్లపై రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామి దర్శనం అనంతరం ఆయన ఆలయ ప్రాంగణం మొత్తం కలయదిరిగారు. ఈ సందర్భంగా గండిలో పారిశుధ్య చర్యలు సక్రమంగా లేకపోవడంతో చైర్మన్ వెంకటస్వామికి డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ కు కొన్ని సూచనలు ఇచ్చారు, అలాగే సంస్కృతి సాంప్రదాయాలకు అను గుణంగా నిర్మించిన ఆలయంలో న్యాచురాలిటీ లేకుండా శిలలకు రంగులు వేయడం ఏంటని ఆయన నిలదీశారు అలాగే ఆంజనేయ స్వామి వాహనమైన ఒంటెకు కూడా రంగులు వేయడం పట్ల మండిపడ్డాడు, ఆ రంగులను తొలగించి నేచురాలిటీ కనిపించేలా చేసి నాలుగు రోజుల్లో తనకు ఫోటోలు పెట్టాలని ఆదేశించారు ,ఆయన వెంట డిప్యూటీ కమిషనర్ పటం గురు ప్రసాద్ కడప అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ,గండి చైర్మన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పేపర్ లీక్, నీట్ పరీక్ష రద్దు దురదృష్టకరం.

**- పరీక్షలు కూడా నిర్వహించలేని పనికిమాలిన ప్రభుత్వం మోడీ ప్రభుత్వం.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త మే 12 దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు వ్రాసిన,ఎంతో ప్రతిష్టాత్మకమైన 2026 నీటి పరీక్ష పేపర్ లీక్ అవడం నీట్ పరీక్షను రద్దు చేయడం చాలా దురదృష్టకరం, శోచనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యానికి ఇది ఒక మచ్చుతునక అన్నారు. మోడీ 12 ఏళ్ల పాలనలో దాదాపు 89 సార్లు పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని,పరీక్షలు రద్దు అయ్యాయని తులసి రెడ్డి అన్నారు.పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుంది మోడీ పాలన తీరు అని తులసి రెడ్డి ధ్వజమెత్తారు.లక్షలాదిమంది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు . మాటలు కోటలు దాటుతున్నాయి, తెడ్డు గడప దాటడం లేదు అన్నట్లు ఉంది మోడీ పాలనా తీరు. పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించలేని పనికిమాలిన ప్రభుత్వంగా మోడీ ప్రభుత్వం తయారు అయిందని తులసి రెడ్డి విరుచుకుపడ్డారు.దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## నగరాభివృద్ధిపై జిల్లా కలెక్టర్ ను కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి

**- ప్రస్తుతం జరుగుతున్న పనుల పురుగోతిపై చర్చ**

**- ఇంకా నిధుల కావాల్సిన వాటిపై ఎమ్మెల్యే విజ్ఞప్తి**

**- సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. పనులను వేగవంతం చేసేలా ఆదేశాలు**




అనంతపురం, కదిలించే వార్త, మే 12 :అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతగా సాగేలా చూడాలని ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ లో ఆయన్ని ప్రత్యేకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. గత పాలకవర్గం కాలపరిమితి ముగియడంతో నగరపాలక సంస్థకు ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఉన్నారు. ఈ నేపథ్యంలో నగరంలో జరుగుతున్న పనుల పురోగతి గురించి చర్చించారు. గతంలో కీలకమైన కొన్ని హామీల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఇంకా కొన్ని పనులకు సంబంధించి నిధులు కావాలని ఎమ్మెల్యే కోరారు. కొన్ని విభాగాల్లో పరిస్థితిని కలెక్టర్ తో ప్రత్యేకంగా చర్చించారు. నగరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా పనులు సాగేలా చూడాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి ఓ.ఆనంద్ కూడా సానుకూలంగా స్పందించారు. వెంటనే అన్ని అంశాల గురించి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహిస్తానని చెప్పారు. నిధుల కొరత లేకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు

# అద్యంతం ఆధ్యాత్మికం హనుమాన్ శోభాయాత్ర

**- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**








పులివెందుల కదిలించే వార్త మే 12

పులివెందులలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర ఆద్యంతం ఆధ్యాత్మికంగా కొనసాగగా, ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు నిలిచి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పులివెందులలో నూతన ఆర్టీసీ బస్టాండ్ వద్ద హనుమాన్ ఆలయం పునర్నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అదేవిధంగా హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ శోభాయాత్ర వేడుకలు కనుల పండుగ జరిగాయి. నగర వీధులన్నీ జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మారుమోగగా, భక్తుల కోలాహలం, కాషాయ జండాల రెపరెపల మధ్య హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవంగా కొనసాగాయి. మంగళవారం సాయంకాలం నూతన ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల హనుమాన్ ఆలయం వద్ద నుండి గాంధీ సర్కిల్, పూలంగల్లు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం, పాత ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రధాన రహదారుల గుండా శోభాయాత్ర కొనసాగగా నియోజకవర్గ నలుమూలల నుండి చిన్నచిన్న ర్యాలీలతో భక్తులు ఊరేగింపులో భాగమయ్యారు. దారి పొడవునా భక్తులు చేసిన కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలువగా, దాతలు మరియు ముస్లిం సోదరులు మార్గమధ్యంలో పానకం, మజ్జిగ మరియు తినుబండారాలను అందజేసి విశేష సేవలు అందించగా, హనుమంతుని భారీ విగ్రహం భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమాలను పురస్కరించుకుని పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలను చేపట్టారు. మొత్తం మీద పులివెందులలో మంగళవారం భక్తి, మతసామరస్యం క్రమశిక్షణతో కూడిన శోభాయాత్ర పట్టణం నలుమూలలో ఆధ్యాత్మిక శోభను ప్రతిబింబించింది.

# శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**- భక్తులకు అల్పాహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహణ**






పులివెందుల కదిలించే వార్త మే 12

పులివెందుల పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న చందమామ డాబా వెనుక వైపున హనుమాన్ నగర్లో వెలిసిన శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమం త్రోచ్ఛారణల మధ్య అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు అక్కడికి విచ్చేసిన భక్తులకు అల్పాహారాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.స్థానిక ప్రజలు, యువకులు, మహి ళలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

# అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా జన్మదిన వేడుకలు

**- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు**

**- పల్లా నాయకత్వంలో పార్టీ సమర్థవంతంగా పని చేస్తోందన్న ఎమ్మెల్యే**






అనంతపురం, కదిలించే వార్త, మే 12 : అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ వేడుకలను నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి అందరికీ అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు ఇతర నాయకులంతా పల్లాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మందికి పైగా సభ్యత్వాలు ఉన్న పార్టీకి అధ్యక్షుడిగా పని చేయడం అంటే చిన్న విషయం కాదన్నారు. అందునా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అధ్యక్ష పదవి అంటే కత్తి మీద సాములా ఉంటుందన్నారు. కానీ పల్లా శ్రీనివాసరావు ఎంతో సమర్థవంతంగా తన బాధ్యతల్ని నిర్వహిస్తున్నారన్నారు. ఎక్కడ ఎవరికి ఏ ఇబ్బంది కల్గినా ఆయన వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఎవరు ఆయన వద్దకు వెళ్లినా దగ్గరకు తీసుకుని సమస్యలు వింటున్నారన్నారు. అందుకే జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనకు మరోసారి రాష్ట్ర పగ్గాలు అప్పజెప్పారన్నారు. పల్లా నాయకత్వంలో రాష్ట్ర పార్టీ మరింత బలపడుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఒకటవ డివిజన్ లో ఘనంగా హనుమద్ జయంతి

**- జనసేన నాయకులు సాయి కృష్ణ, ప్రసాద్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ..**




అనంతపురం, కదిలించే వార్త, మే 12 :

అనంతపురం ఒకటవ డివిజన్ ఏర్నాల కొట్టాల్లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం జనసేన యువ నాయకులు సాయి కృష్ణ యాదవ్, ప్రసాద్ రాయల్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. సామాజిక కార్యక్రమాలతో పాటు సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో జనసేన యువ నాయకులు పాల్గొనడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లాలప్ప, టిడిపి నాయకులు రాజేంద్ర, రాము, బోయ నాగేష్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమజ్జయంతి





అనంతపురం, కదిలించే వార్త, మే 12 :

అనంతపురం నగరంలోని వెంకట్ రెడ్డి కాలనీలో వెలసిన వీరాంజనేయ స్వామి దేవులయంలో ఘనంగా హనుమద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బోయ వీరాంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పంచామృతాభిషేకం చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా భవాని రవికుమార్, రంగా మెడికల్స్ రంగా ప్రదీప్, నగేష్ లు పాల్గొ న్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న దాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోయ శ్రీనివాసులు, మహబూబ్ బాషా, పూల సురేష్, శివాజీ, శంకర, తేజ, మహేష్ ఆదిత్య, రాజేష్, సాయి, నౌషద్, నందు, వెంకట్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి- 133 శ్లోకం



ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం ప్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥తాత్పర్యం.ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు.కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి.మాటలలో మాధుర్యం ఉండాలి .ప్రేమే బంధాలను బలపరుస్తుంది.కోపం దూరాన్ని పెంచుతుంది. సౌమ్యత జీవన సౌందర్యం.మాటలే సంబంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## నారా లోకేష్ పర్యటన సభాస్థలిని నాయకులతో పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్






అనంతపురం, కదిలించే వార్త, మే 12 :
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనంతపురం పర్యటన ఈ నెల 14న ఉన్న సందర్భంగా, నగరంలోని గల్లా టౌన్ షిప్ నందు కార్యకర్తల సభాస్థలిని టిడిపి నాయకులతో కలిసి పరిశీలించిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్

## నీట్ పరీక్షా లీకేజ్ కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

- విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం
- ఎన్ టి ఏ ఏజెన్సీని తక్షణమే రద్దు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి



అనంతపురం, కదిలించే వార్త, మే 12 :
అనంతపురం అర్బన్: దేశవ్యాప్తంగా మే 4వ తేదీన జరిగినటువంటి నీట్ ప్రవేశ పరీక్షలలో 20 లక్షలకు పైగా రాశారు ఈరోజు పేపర్ లీకేజ్ జరిగిందని పరీక్షను రద్దు చేయడం జరిగింది. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేద మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు పైగా ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యను పూర్తి చేసుకొని నీట్ ప్రవేశ పరీక్ష ప్రిపేర్ అయ్యి పరీక్ష రాస్తే ఇప్పుడు పరీక్ష పేపర్ లీకేజ్ అయిందని నీటి పరీక్షను రద్దు చేయడం జరిగిందన్నారు.. నీటి ప్రవేశ పరీక్షకు విద్యార్థులు అప్లై చేసుకుని చాలా రోజుల నుంచి ప్రిపేర్ అయ్యి వివిధ జిల్లాల నుంచి వివిధ జిల్లాలకు పోయి పరీక్ష రాస్తే ఈరోజు పేపర్ లీకేజ్ అయిందని రద్దు చేశారు విద్యార్థుల సమయాన్ని కేంద్ర ప్రభుత్వం వృధా చేయడమే కాకుండా వాళ్ళ ఆశలను పోయే విధంగా చేసిందని మండిపడ్డారు. గత సంవత్సరం కూడా ఇదే తరహాలో హర్యానా బీహార్ రాష్ట్రాలలో నీట్ పరీక్ష పేపర్ను 30 లక్షల నుంచి 50 లక్షల రూపాయల వరకు అమ్ముకొని లీకేజ్ చేశారని గుర్తు చేశారు మరి ఈ సంవత్సరం కూడా అదే తరహాలోనే డబ్బులకు నీట్ పేపర్ను అమ్ముతున్నారని మండిపడ్డారు చాలామంది విద్యార్థులు బాగా చదువుకొని నీట్ ప్రవేశ పరీక్షలో సీటు కొట్టాలన్న ఆశతో పరీక్ష రాస్తే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేపర్ ను లీకేజ్ చేయడం జరిగిందన్నారు దానివల్ల విద్యార్థుల జీవితాలు తీవ్రంగా నష్టపోతాయని కేంద్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు ఎన్ టి ఏ ఏజెన్సీ ద్వారా నీటి ప్రవేశ పరీక్షను కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుంచి నిర్వహిస్తా ఉంది ఈ కొన్ని సంవత్సరాలలోనే రెండుసార్లు లీకేజ్ కావడం కేంద్ర ప్రభుత్వం నీటి ప్రవేశ పరీక్ష పైన ఎంత శ్రద్ధ చూపిస్తా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి నీటి ప్రవేశ పరీక్ష లీకేజ్ ఘటన పైన ఇది రెండవసారి జరగడం దీనికి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గతంలో ఏ రాష్ట్రాలకు సంబంధించి ఆ రాష్ట్రాలలో నీటి ప్రవేశ పరీక్ష ఏర్పాటు చేసేవారని గుర్తు చేశారు ఆ సందర్భంలో ఎప్పుడూ కూడా నీట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పేపరు లీకేజ్ జరిగింది లేదన్నారు కానీ కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నీ ప్రవేశ పరీక్షను డబ్బులకు అమ్ముకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని కేంద్ర విద్యా శాఖ నిర్లక్ష్యం వల్లనే ఇలా రెండు సంవత్సరాల లో పేపర్ లీకేజ్ కావడం జరిగిందని తెలిపారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎన్ టి ఏ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# హనుమంతుని సేవలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

- హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే దగ్గుపాటికి స్వాగతం
- జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజుతో కలిసి ఆలయాల సందర్శన
- హనుమంతుని కృపాకటాక్షాలు అర్బన్ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాంక్ష








అనంతపురం, కదిలించే వార్త, మే 12 :
హనుమజ్జయంతి సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హనుమంతుని సేవలో గడిపారు. ఆయన పలు ఆలయాలకు వెళ్లి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా నగరంలోని మారుతి నగర్ మొదటి క్రాస్ లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లారు. ఆ తర్వాత మధ్యాహ్నం కోర్టు రోడ్డులోని అభయాంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించుకున్నారు. హౌసింగ్ బోర్డులోని అభయాంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. భారీ ఏకశిలా విగ్రహాన్ని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలు కూడా ఆలయాలను దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. కోర్టు రోడ్డులోని ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. భక్తులకు స్వయంగా ఆయన భోజనం వడ్డించారు. భక్తులు ఆలయాలకు భారీగా తరలివస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా అనంతపురం నియోజకవర్గ ప్రజలకు ఆయన హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరిపై ఆంజనేయస్వామి ఆశీస్సులు, కృపా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. హనుమంతుని జీవితం ప్రజలందరికీ ఆదర్శమన్నారు. శ్రీరామచంద్రునికి, సీతమ్మ తల్లికి హనుమంతుడు ఎంత నమ్మకంగా, భక్తితో ఉంటారో అందరికీ తెలుసున్నారు. తమ దేవునికి కష్టం వస్తే హనుమంతుడు ఎంత దూరమైన వెళ్తాడన్నది రామాయణంలో చూశామన్నారు. హనుమంతుని ధైర్య, సహసాలు, భక్తి గురించి మనం ఎప్పటికీ స్మరించుకుంటూనే ఉంటామన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కి హనుమంతుని ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరుకున్నారు.

# అనంతపురం జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు.. టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు





అనంతపురం, కదిలించే వార్త, మే 12 :
హనుమాన్ జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు హనుమాన్ సేవలో గడిపారు. అనంతపురం నగరంలోని కోర్ట్ రోడ్డులో గల అభయాంజనేయ స్వామి దేవాలయం, హౌసింగ్ బోర్డ్ లోని భక్తాంజనేయ స్వామి దేవాలయాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి నాయకులతో కలిసి ఆలయాలను దర్శించుకున్నారు. దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాన్ని పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు పూల నాగరాజు తెలియజేశారు. హనుమంతుని ధైర్య సాహసాలు భక్తి గురించి మనం ఎప్పటికీ స్మరించుకుంటూనే ఉంటామన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారా లోకేష్ కి హనుమంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పూల నాగరాజు ఆకాంక్షించారు.

# ఏపీ టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ చైర్మన్ నాగరాజు







అనంతపురం, కదిలించే వార్త, మే 12 :
అనంతపురం నగరం, రాంనగర్ లో గల కమ్మ భవన్ వద్ద గల శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం నందు పల్లా శ్రీనివాసరావు కి ఆయురారోగ్యాలుతో సంతోషంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అక్కడే పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం కమ్మ భవన్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు తో పాటు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు గడ్డం సుబ్రమణ్యం, సరిపూటి సూర్యనారాయణ, బాంబే నాగన్న, సివి కొండయ్య, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మొద్దీన్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు, పాల్గొన్నారు

# విద్యను వ్యాపారం చేస్తున్న చైతన్య విద్యాసంస్థలు

- పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారమా
- విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేస్తున్న చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి
- అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎదుట ధర్నా



అనంతపురం, కదిలించే వార్త, మే 12 :అనంతపురం అర్బన్:: అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు ఫీజుల దోపిడీ అరికట్టాలని, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని కోర్ట్ రోడ్డు దగ్గర ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపే శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఇప్పుడు చేసుకుంటే ఒక ఫీజు జూన్ లో చేసుకుంటే ఒక ఫీజ్ అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని మండిపడ్డారు.. పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు, ఒకటవ తరగతికి 9,000 నుంచి 15 వేల రూపాయల వరకు పుస్తకాలు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు నిబంధనల ప్రకారం విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఒక రూములలో డంపు చేసుకొని వేల రూపాయలకు పుస్తకాలు అమ్ముతున్నారని మండిపడ్డారు,, ప్రభుత్వం నిర్ణయించిన గ్రూపులు పెట్టకుండా టెక్నో సి బ్యాచ్ ఐకాన్ ఐపిఎల్ ఎంపీఎల్ ఒలంపియాడ్ ఈ టెక్నో రకరకాల గ్రూపుల పేర్లు ఏర్పాటు చేసుకొని ఒక గ్రూపుకి ఒక ఫీజు నిర్ణయించి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు, జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఫీజు నియంత్ర కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఒక సెక్షన్కు పర్మిషన్ తీసుకుని అధునపు సెక్షన్లు నిర్వహిస్తూ విద్యాశాఖ అధికారులను బురిడీ కొట్టిస్తున్నారని తెలిపారు .ముందస్తు అడ్మిషన్లు పుస్తకాల వ్యాపారం అనుమతులు లేని విద్యా సంస్థలపై డీఈవో గారు తక్షణమే ప్రత్యేకమైనటువంటి కమిటీని వేసి జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల చేస్తున్న విద్యా దోపిడి ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.. శ్రీ చైతన్య విద్యాసంస్థలలో పుస్తకాలు అమ్ముతున్నటువంటి వాటిని తీసుకుని డీఈఓ కార్యాలయంలో అందజేయడం జరిగింది తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు నగర అధ్యక్షులు మంజునాథ్ కోశాధికారి నాని నగర నాయకులు బాబ్జాన్ తేజ అపాన్ దిలీప్ రాజు బాబా రాకేష్ మనోజ్ కార్తీక పాల్గొన్నారు

## డాలర్‌తో పోలిస్తే బలపడ్డ రూపాయి... రాత్రికి రాత్రే 40 పైసలు జంప్



ఇరాన్ ఉద్రిక్తతల మధ్య వచ్చిన శాంతి వార్తలతో రూపాయి బలపడింది. గ్లోబల్ పరిణామాలు, దేశీయ ఆర్థిక నిర్ణయాలు కలిసివచ్చి మార్కెట్‌లో కొత్త ఆశలను కలిగిస్తున్నాయి. రూపాయి నేటి రేటు, భారత్ డాలర్ మార్పిడి, ఆర్బీఐ పాలసీ వార్తలు, ఇరాన్ కాల్పుల విరమణ, బ్రెంట్ క్రూడ్ ధర, భారతీయ కరెన్సీ, ఫారెక్స్ వార్తలు భారత్, డాలర్ రూపాయి ట్రెండ్ ఇరాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించామని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం రాత్రి ప్రకటించిన తర్వాత, ఏప్రిల్ 8న భారత రూపాయి దాదాపు 40 పైసలు పెరిగి ప్రారంభమైందని మనీకంట్రోల్ రిపోర్ట్ చేసింది. ట్రంప్ తనే పెట్టుకున్న రాత్రి 8 గంటల గడువు ముగియడానికి కొన్ని గంటల ముందు ఈ నిర్ణయం ప్రకటించారు. మునుపటి ట్రేడింగ్ సెషన్‌లో డాలర్‌కు రూ. 93.00 ఉండగా, ఇప్పుడు రూపాయి విలువ రూ. 92.64 వద్ద ట్రేడ్ అవుతోంది. రూపాయి నేటి రేటు, భారత్ డాలర్ మార్పిడి, ఆర్బీఐ పాలసీ వార్తలు, ఇరాన్ కాల్పుల విరమణ, బ్రెంట్ క్రూడ్ ధర, భారతీయ కరెన్సీ, ఫారెక్స్ వార్తలు భారత్, డాలర్ రూపాయి ట్రెండ్ ఈ ప్రకటన తర్వాత బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ దాదాపు 10 శాతం పడిపోయి బ్యారెల్‌కు సుమారు 95 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఇజ్రాయెల్ కూడా భాగమైన ఈ రెండు వారాల కాల్పుల విరమణ నిర్ణయం, హోర్ముజ్ స్ట్రైట్ అనే ముఖ్యమైన ఎనర్జీ మార్గాన్ని సురక్షితంగా తెరవడానికి పాకిస్తాన్ డిప్లొమాట్స్ ఒత్తిడి చేయడంతో వచ్చింది. ఎనర్జీ దిగుమతులపై ఆధారపడే భారతదేశానికి ఇది మంచి వార్తగా భావిస్తున్నారు. రూపాయి నేటి రేటు, భారత్ డాలర్ మార్పిడి, ఆర్బీఐ పాలసీ వార్తలు, ఇరాన్ కాల్పుల విరమణ, బ్రెంట్ క్రూడ్ ధర, భారతీయ కరెన్సీ, ఫారెక్స్ వార్తలు భారత్, డాలర్ రూపాయి ట్రెండ్ సీఆర్ ఫారెక్స్ అడ్వైజరీ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ పబారి మనీకంట్రోల్‌తో మాట్లాడుతూ, రూపాయి స్థిరంగా మారుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. మంగళవారం వరుసగా మూడో రోజు లాభాలు నమోదయ్యాయని తెలిపారు. ఇది కేవలం గ్లోబల్ పరిస్థితుల వల్ల మాత్రమే కాదు, దేశీయ నియంత్రణ చర్యల వల్ల కూడా సాధ్యమైందని చెప్పారు. రూపాయి నేటి రేటు, భారత్ డాలర్ మార్పిడి, ఆర్బీఐ పాలసీ వార్తలు, ఇరాన్ కాల్పుల విరమణ, బ్రెంట్ క్రూడ్ ధర, భారతీయ కరెన్సీ, ఫారెక్స్ వార్తలు భారత్, డాలర్ రూపాయి ట్రెండ్ దేశీయంగా చూస్తే, మార్కెట్‌లో ఉన్నవారు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంటే ఆర్బీఐ పాలసీ నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూశారు.

## సామాన్యులకు మరో షాక్.. భారీగా పెరగనున్న ఆయిల్ ధరలు..



ముడి చమురు, పామాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో, పెరుగుతున్న ముడిసరుకుల ఖర్చుల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరగవచ్చని గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ (+జుూ), డాబర్, మారికో వంటి కంపెనీలు సూచించాయి. పశ్చిమ ఆసియాలో యుద్ధ ఉద్రిక్తతలు కొంత తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నప్పటికీ, వాటి ప్రభావం భారతదేశంలో సాధారణ ప్రజల రోజువారీ జీవనంపై పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కిచెన్ ఖర్చులు, కుటుంబ బడ్జెట్‌పై ఇది ప్రభావం చూపనుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు (జతీబఎవ ాఅశ్రీ), పామ్ ఆయిల్ (ఖశ్రీఎ ాఅశ్రీ) ధరలు పెరగడంతో, దేశంలోని ప్రముఖ ఖీవీజ+ కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను పెంచే సూచనలు ఇస్తున్నాయి. ధరలు ఎందుకు పెరగవచ్చు అంటే, పశ్చిమ ఆసియాలో జరిగిన సంఘటనల కారణంగా బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు 100 నుంచి 110 డాలర్ల మధ్యకు చేరాయి. అదే సమయంలో పామ్ ఆయిల్ ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. గోద్రెజ్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్, డాబర్, మారికో వంటి ప్రముఖ కంపెనీలు తమ ఉత్పత్తి ఖర్చులు 6 నుంచి 9 శాతం వరకు పెరిగాయని వెల్లడించాయి. ఈ కంపెనీలు సబ్బులు, నూనెలు మరియు ఇతర గృహోపయోగ వస్తువుల తయారీలో ఈ ముడి పదార్థాలను విస్తృతంగా ఉపయోగిస్తాయి.

# రోజుకు రూ.200తో రూ.20 లక్షలు.. ఇందులో మీ డబ్బులకు చక్రవడ్డీ వస్తుంది..




ఎక్కువ సంపాదించాలంటే ఎక్కువ ఇన్వెస్ట్‌మెంట్ అవసరమని చాలా మంది భావిస్తారు. కానీ నిజానికి, ఎక్కువ డబ్బు కంటే క్రమశిక్షణ (ణఅంఎఉజూశ్రీఱఅవ), టైమ్ చాలా ముఖ్యం. రోజూ కొంత అమౌంట్ సేవ్ చేసి, దాన్ని రెగ్యులర్‌గా ఇన్వెస్ట్ చేస్తే, అది కొంత కాలానికి చక్రవడ్డీ (జశీఎజూశీబఅఎఱఅస్త్ర) పవర్‌తో పెద్ద మొత్తంగా మారుతుంది. చాలా మందికి అందుబాటులో ఉండేలా, రోజుకు కేవలం రూ.200 ఆదా చేయడం ద్వారా కూడా, చివరికి రూ.20 లక్షల ఫండ్ క్రియేట్ చేయవచ్చు. ఈ విధానం సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ూఎఖూ) లాగా పనిచేస్తుంది. ముఖ్యంగా, ఎలాంటి ఫైనాన్షియల్ స్ట్రెస్ లేకుండా రెగ్యులర్‌గా పెట్టుబడి పెట్టడం ఇక్కడ కీలకం. ఎక్కువ సంపాదించాలంటే ఎక్కువ ఇన్వెస్ట్‌మెంట్ అవసరమని చాలా మంది భావిస్తారు. కానీ నిజానికి, ఎక్కువ డబ్బు కంటే క్రమశిక్షణ (ణఅంఎఉజూశ్రీఱఅవ), టైమ్ చాలా ముఖ్యం. రోజూ కొంత అమౌంట్ సేవ్ చేసి, దాన్ని రెగ్యులర్‌గా ఇన్వెస్ట్ చేస్తే, అది కొంత కాలానికి చక్రవడ్డీ (జశీఎజూశీబఅఎఱఅస్త్ర) పవర్‌తో పెద్ద మొత్తంగా మారుతుంది. చాలా మందికి అందుబాటులో ఉండేలా, రోజుకు కేవలం రూ.200 ఆదా చేయడం ద్వారా కూడా, చివరికి రూ.20 లక్షల ఫండ్ క్రియేట్ చేయవచ్చు. ఈ విధానం సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ూఎఖూ) లాగా పనిచేస్తుంది. ముఖ్యంగా, ఎలాంటి ఫైనాన్షియల్ స్ట్రెస్ లేకుండా రెగ్యులర్‌గా పెట్టుబడి పెట్టడం ఇక్కడ కీలకం. డైలీ ఇన్వెస్ట్‌మెంట్ రూ.200, మంత్లీ ఇన్వెస్ట్‌మెంట్ సుమారు రూ.6,000 అవుతుంది. ఇన్వెస్ట్‌మెంట్ టైమ్ పీరియడ్ దాదాపు 12 సంవత్సరాల 2 నెలలు. ఈ లెక్కన యాన్యువల్ రిటర్న్ 12% (నెలవారీ చక్రవడ్డీతో) అనుకుంటే.. మొత్తం పెట్టుబడి రూ.8,90,600, మొత్తం రిటర్న్ రూ.11,31,055 అవుతుంది. అంటే మొత్తం ఫండ్ రూ.20 లక్షలు. ఇక్కడ కీలకమైన అంశం చక్రవడ్డీ (జశీఎజూశీబఅఎఱఅస్త్ర). మీరు క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టినప్పుడు, మీ డబ్బు రిటర్న్ సంపాదిస్తుంది. కాలక్రమేణా, ఆ రాబడులు కూడా తిరిగి ఆదాయం తీసుకురావడం ప్రారంభిస్తాయి. ఇది స్నోబాల్ ఎఫెక్ట్‌లా పనిచేస్తూ, టైమ్ గడిచే కొద్దీ వేగంగా పెరుగుతుంది. డైలీ ఇన్వెస్ట్‌మెంట్ రూ.200, మంత్లీ ఇన్వెస్ట్‌మెంట్ సుమారు రూ.6,000 అవుతుంది. ఇన్వెస్ట్‌మెంట్ టైమ్ పీరియడ్ దాదాపు 12 సంవత్సరాల 2 నెలలు. ఈ లెక్కన యాన్యువల్ రిటర్న్ 12% (నెలవారీ చక్రవడ్డీతో) అనుకుంటే.. మొత్తం పెట్టుబడి రూ.8,90,600, మొత్తం రిటర్న్ రూ.11,31,055 అవుతుంది. అంటే మొత్తం ఫండ్ రూ.20 లక్షలు. ఇక్కడ కీలకమైన అంశం చక్రవడ్డీ (జశీఎజూశీబఅఎఱఅస్త్ర). మీరు క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టినప్పుడు, మీ డబ్బు రిటర్న్ సంపాదిస్తుంది. కాలక్రమేణా, ఆ రాబడులు కూడా తిరిగి ఆదాయం తీసుకురావడం ప్రారంభిస్తాయి. ఇది స్నోబాల్ ఎఫెక్ట్‌లా పనిచేస్తూ, టైమ్ గడిచే కొద్దీ వేగంగా పెరుగుతుంది. చీఫ్ ఆఫ్ స్టాఫ్ ధైర్య షా 'చీణు౦'తో మాట్లాడుతూ, 'కాంపౌండింగ్ పవర్‌తో, రోజుకు కేవలం రూ.200 పెట్టుబడి పెట్టి రూ.20 లక్షల కార్పస్‌ను నిర్మించడం పూర్తిగా సాధ్యమే' అని చెప్పారు. ఆయన ప్రకారం, ఇప్పటి వరకు మ్యూచువల్ ఫండ్స్‌లో ూఎఖూలు ప్రధానంగా ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడిదారులకు మరింత అవకాశాలు ఉన్నాయి. డైలీ ూఎఖూలను ఇండియన్, ఖూ స్టాక్స్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీంతో గ్లోబల్ ఇన్వెస్టింగ్ చాలా సులభమైంది. అయితే, లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టే సమయం ప్రతి ఒక్కరి రిస్క్ సామర్థ్యం (=అంఎ ూజూజూవ్ఈవ), ఇన్వెస్ట్‌మెంట్ ఎంపికలపై ఆధారపడి ఉంటుందని ఆయన చెప్పారు. చీఫ్ ఆఫ్ స్టాఫ్ ధైర్య షా 'చీణు౦'తో మాట్లాడుతూ, 'కాంపౌండింగ్ పవర్‌తో, రోజుకు కేవలం రూ.200 పెట్టుబడి పెట్టి రూ.20 లక్షల కార్పస్‌ను నిర్మించడం పూర్తిగా సాధ్యమే' అని చెప్పారు. ఆయన ప్రకారం, ఇప్పటి వరకు మ్యూచువల్ ఫండ్స్‌లో ూఎఖూలు ప్రధానంగా ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడిదారులకు మరింత అవకాశాలు ఉన్నాయి. డైలీ ూఎఖూలను ఇండియన్, ఖూ స్టాక్స్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీంతో గ్లోబల్ ఇన్వెస్టింగ్ చాలా సులభమైంది. అయితే, లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టే

# ఇంట్లో పార్క్ చేసి కారుకు రూ.4,000 చలాన్...





ఆ కారు ఇంట్లో పార్క్ చేసి ఉంది. హోలీ నుంచి అసలు ఆ కారును బయటికే తీయలేదు. అలాంటి కారుకు ట్రాఫిక్ చలాన్ వచ్చింది. దీంతో ఆ కారు యజమాని షాకయ్యాడు. అసలేం జరిగింది? ఫుల్ డీటెయిల్స్ తెలుసుకోండి. క్లోన్ నెంబర్ ప్లేట్, ఆన్‌లైన్ ట్రాఫిక్ ఫైన్, కార్ చలాన్, నెంబర్ ప్లేట్ మోసం, వాహన రిజిస్ట్రేషన్ మోసం, ట్రాఫిక్ చలాన్ ఎలా తనిఖీ చేయాలి ఇంటి దగ్గరే ఉన్న కారుకు, మరో రాష్ట్రం నుంచి ట్రాఫిక్ చలాన్ మెసేజ్ వస్తే ఎలా ఉంటుంది? ఉత్తరప్రదేశ్‌లో ఒక వ్యక్తికి జరిగిన ఈ ఘటన ప్రతి డ్రైవర్‌ను ఆలోచింపజేస్తోంది. న్యూస్18 రిపోర్ట్ చేసిన వివరాల ప్రకారం సహారన్‌పూర్‌కు చెందిన రాజీవ్ ఠాకూర్‌కు ఏప్రిల్ 3న పెద్ద షాక్ ఎదురైంది. అతని ఫోన్‌కు రూ.4,000 ట్రాఫిక్ చలాన్ మెసేజ్ వచ్చింది. ఈ చలాన్ ఉత్తరాఖండ్‌లోని పౌరీ-గఢ్వాల్ ట్రాఫిక్ పోలీస్ నుంచి వచ్చింది. కానీ ఆశ్చర్యం ఏంటంటే, హోలీ నుంచి అతని కారు ఇంటి దగ్గరే ఉంది. సహారన్‌పూర్‌లోని సదర్ బజార్, గిల్ కాలనీలో అతని ఇంటి ముందు నిలిపి ఉంది. అది కూడా సీసీటీవీ కెమెరా కంట్లోనే ఉంది. ఠాకూర్ చెప్పినట్టు, అతని కారు (యూపీ16ఈవీ 8849) 24 గంటల సీసీటీవీ నిఘాలో ఉంటుంది. కారు ఎక్కడికీ కదల్లేదని చూపించే వీడియో కూడా అతని దగ్గర ఉంది. క్లోన్ నెంబర్ ప్లేట్, ఆన్‌లైన్ ట్రాఫిక్ ఫైన్, కార్ చలాన్, నెంబర్ ప్లేట్ మోసం, వాహన రిజిస్ట్రేషన్ మోసం, ట్రాఫిక్ చలాన్ ఎలా తనిఖీ చేయాలి అసలు చలాన్ ఎందుకు వచ్చిందో చూస్తే లైసెన్స్ లేకుండా డ్రైవ్ చేసినట్టు జరిమానా విధించారు. కానీ ఠాకూర్ దగ్గర చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉంది. ఇంకా ఆశ్చర్యం ఏంటంటే, అతని కారు ఎప్పుడూ వెళ్లని నగరంలో ఈ కేసు నమోదు అయ్యింది అని చలాన్‌లో ఉంది. ఠాకూర్ అనుమానం ప్రకారం, ఎవరో అతని నెంబర్ ప్లేట్‌ను క్లోన్ చేసి, మరో వాహనంపై వాడుతున్నారు. భారతదేశ రోడ్లపై ఇలాంటి మోసాలు పెరుగుతున్నాయి. ఇది నిజమైతే, ఆ వాహనం చేసే ప్రతి ట్రాఫిక్ తప్పిదం, ప్రమాదం, నేరం అన్నీ కూడా ఠాకూర్ పేరుపైనే పడే ప్రమాదం ఉంది. క్లోన్ నెంబర్ ప్లేట్, ఆన్‌లైన్ ట్రాఫిక్ ఫైన్, కార్ చలాన్, నెంబర్ ప్లేట్ మోసం, వాహన రిజిస్ట్రేషన్ మోసం, ట్రాఫిక్ చలాన్ ఎలా తనిఖీ చేయా వెంటనే ఆ కారు యజమాని సదర్ బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అలాగే ఆర్‌టీఓ, ఎస్‌పీ ట్రాఫిక్ అధికారులకు కూడా లిఖిత పూర్వకంగా వినతి ఇచ్చాడు. తన నెంబర్ ప్లేట్‌ను దుర్వినియోగం చేస్తున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు. ఇలాంటి సమస్య ఎవరికైనా రావచ్చు. నెంబర్ ప్లేట్ క్లోనింగ్ వల్ల, ఇంకొకరి నిర్లక్ష్య డ్రైవింగ్ లేదా నేరాలు మీ రికార్డులో కనిపించే అవకాశం ఉంది. ఠాకూర్ అనుమానం నిజమైతే, ట్రాఫిక్ వ్యవస్థ వాహనాల గుర్తింపును ఎలా ధృవీకరిస్తుంది అన్న ప్రశ్నలు కూడా ముందుకు వస్తాయి. క్లోన్ నెంబర్ ప్లేట్, ఆన్‌లైన్ ట్రాఫిక్ ఫైన్, కార్ చలాన్, నెంబర్ ప్లేట్ మోసం, వాహన రిజిస్ట్రేషన్ మోసం, ట్రాఫిక్ చలాన్ ఎలా తనిఖీ చేయాలి ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన చూస్తే ఒక విషయం స్పష్టంగా తెలుస్తోంది. మీ వాహనం మీ దగ్గరే ఉన్నా, దాని నెంబర్‌ను ఎవరో వాడే ప్రమాదం ఉంది. అందుకే వాహనదారులు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. మొదటిగా, మీ వాహనం నెంబర్ ప్లేట్ స్పష్టంగా, సరిగ్గా ఉండేలా చూసుకోవాలి.

# రూ.5 లక్షల బడ్జెట్‌లో కొత్త కారు కొనాలా? మార్కెట్లో దొరికే 5 బెస్ట్ మోడల్స్ ఇవే




మన దేశంలో చాలా మందికి కారు కొనడం ఒక కల. ఇందుకోసం ప్రత్యేకంగా ఫైనాన్షియల్ ప్లానింగ్ చేసుకుని నచ్చిన కారును కొనుగోలు చేస్తుంటారు. అయితే, బడ్జెట్ అనేది ఇక్కడ కీ రోల్ పోషిస్తుంటుంది. మంచి ఫీచర్లతో బడ్జెట్ ఫ్రెండ్లీ ధరల్లో అందుబాటులో ఉండే బ్రాండెడ్ కార్లను కొనుగోలు చేయడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. మారుతి సుజుకి, టాటా, రెనాల్ట్ వంటి బడా కార్ల తయారీ కంపెనీలు సైతం ఈ సెగ్మెంట్‌లో వాహనాలను అందించడానికి పోటీ పడుతున్నాయి. ఎన్‌డీటీవీ కథనం ప్రకారం.. ఎంట్రీ లెవల్ విభాగంలో రూ.5 లక్షల బడ్జెట్ రేంజ్‌లో వస్తున్న టాప్ 5 వెహికల్స్ ఏవో తెలుసుకుందాం. బడ్జెట్ ధరలో మరింత ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ ఎక్స్‌పీరియన్స్‌ని కోరుకునే వారికి.. టాటా టియాగో (ఖ్ఝు ుఖ్ఝుస్త్రశీ) అట్రాక్టివ్ ఆప్షన్‌గా నిలుస్తోంది. 1.2-లీటర్ త్రీ-సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ 84 ఎష్త్రజు పవర్, 113 చీఎ టార్క్‌ను ప్రొడ్యూస్ చేస్తుంది. టియాగోను 5-స్పీడ్ మాన్యువల్ లేదా 5-స్పీడ్ ూమీ గేర్‌బాక్స్‌తో పొందవచ్చు. దీని ఎక్స్- షోరూం ధర రూ.4.59 లక్షల నుంచి స్టార్ట్ అవుతుంది. టాటా దీనిని జచీ+ ఆప్షన్‌తో కూడా అందిస్తోంది. విమాన ప్రయాణీకులకి షాక్.. ఎయిరిండియా ధరల పెంపు.. కంపెనీలో కీలక పరిణామం టాటా గ్రూప్‌నకు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియాలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఒకవైపు విమాన టికెట్ల ధరలు పెరుగుతుండగా, మరోవైపు సంస్థ ఉన్నత స్థాయిలో నాయకత్వ మార్పు సంభవించింది. టాటా గ్రూప్‌నకు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియాలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఒకవైపు విమాన టికెట్ల ధరలు పెరుగుతుండగా, మరోవైపు సంస్థ ఉన్నత స్థాయిలో నాయకత్వ మార్పు సంభవించింది. టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియా గ్రూప్ విమాన ప్రయాణికులకు చేదువార్త అందించింది. అంతర్జాతీయంగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా, విమాన టికెట్లపై ప్రస్తుతం వసూలు చేస్తున్న 'ఫ్యూయల్ సర్‌ఛార్జ్'ని (ఇంధన అదనపు రుసుము) పెంచుతున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ నిర్ణయం వల్ల దేశీయంగా ప్రయాణించే వారితో పాటు, విదేశాలకు వెళ్లే వారి జేబులకు కూడా చిల్లు పడనుంది. ఎయిరిండియాతో పాటు దాని అనుబంధ సంస్థ అయిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లో ప్రయాణించే వారికి కూడా ఈ పెరిగిన ధరలు వర్తిస్తాయి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ వాతావరణం కారణంగా అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ ప్రభావంతో చమురు మార్కెటింగ్ సంస్థలు ఏప్రిల్ 1న విమాన ఇంధన (ూుఖీ) ధరలను సవరించాయి. విమానయాన సంస్థలపై భారం తగ్గించేందుకు పెట్రోలియం మంత్రిత్వ శాఖ కేవలం 25 శాతం భారాన్ని మాత్రమే బదిలీ చేసినప్పటికీ, పన్నులతో కలిపి చూస్తే ఇంధన ధర సుమారు 8.5 శాతం మేర పెరిగింది. ఈ అదనపు వ్యయాన్ని భరించలేక ఇప్పటికే ఇండిగో వంటి

# అబ్బాయిల్ని పెంచడం ఎలా?




అవమ్మాయిల్ని మాత్రమే కాదు, అబ్బాయిల్ని కూడా ఆత్మ విశ్వాసంతో, స్వేచ్ఛగా పెంచడం సవాలుతో కూడిన వ్యవహారమే అంటారు ప్రముఖ నటి నందితా దాస్. పుట్టినప్పటి నుంచి ఎనిమిదేండ్లు వచ్చే వరకు తన కొడుకుతో అనుభవాలను క్రోడీకరిస్తూ 'రైజింగ్ స్టార్స్' అనే పుస్తకంలో ఓ వ్యాసం రాశారు నందిత. ఇందులో బాలీవుడ్ అమ్మలు పిల్లల్ని పెంచడంలో ఉన్న సవాళ్లను చర్చించారు. "దురదృష్టవశాత్తూ మన సామాజిక నిర్మాణమే లైంగిక వివక్షను ప్రోత్సహించేలా ఉంది. బొమ్మల దుకాణాల్లోకి వెళ్తే పాపలకు, బాబులకు వేర్వేరు సెక్షన్లు ఉంటాయి. ఏ కారణంతో అయినా అబ్బాయి ఏడిస్తే.. 'అమ్మాయిలా ఏంటా కన్నీళ్లు?' అని తిట్టేస్తారు. అమ్మాయి కాస్త నిర్లక్ష్యంగా కనిపిస్తే.. 'మగరాయుడిలా ఉండొద్దు' అని తలంటుతారు. దీనికి పరిష్కారంగా.. పిల్లలకు జెండర్ సెన్సిటివిటీని పరిచయం చేయాలి. అబ్బాయిలతోనూ ఇంటి పని చేయించాలి. దీనివల్ల అమ్మాయిల్ని గౌరవించడం అలవాటు అవుతుంది. పెద్దయ్యాక పనిలో

# 'కరకరలాడే బిస్కెట్లు' ఇక మీ సొంతం!

'మనం తినేవాటిలో అనేక పదార్థాలుంటాయి. అందులో మెత్తవైనా ఉండొచ్చు, గట్టివిగానూ ఉండొచ్చు. అయితే అప్పడాలు, బిస్కెట్లలో చాలామటుకు కరకరలాడే వాటినే ఇష్టపడుతుంటాం. బిస్కెట్లను తీసుకున్నట్లయితే వీటిలో కూడా చాలా రకాలుంటాయి. మనకు ఇష్టమైనటువంటి కొన్ని రకాల బిస్కెట్లలో ఈ కరకరలాడే బిస్కెట్లు తోడైతే ఆ రుచి, అనుభూతియే వేరు. మరెందుకు ఆలస్యం వాటిని గురించి ఇప్పుడు తెలుసుకుందాం!'

## కరకరలాడాలంటే..

బిస్కెట్లు మెత్తగా అవ్వకుండా కరకరలాడాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి! ప్లాస్టిక్, అల్యుమినియం డబ్బాలు, గాజు పాత్రల్లో బిస్కెట్లు, కుకీలను నిల్వచేయాలి. గాలి చొరబడకుండా పెడితే ఎక్కువరోజులపాటు క్రిస్పీగా ఉంటాయి. డబ్బాల్లో నిల్వచేసేటప్పుడు అడుగు భాగంలో రెండుమూడు వరుసల్లో టిష్యుపేపర్లు వేసి తరువాత బిస్కెట్లు పెట్టాలి. బిస్కెట్లపైన మరో రెండు వరుసల్లో టిష్యూపేపర్లు వేసి పైన బిస్కెట్లు పెట్టాలి. ఇలా నిండుగా పెట్టి గాలి-చొరబడకుండా మూత పెట్టాలి. జిప్‌లాక్ పౌచ్‌లలో నిల్వచేస్తే కూడా కుకీలు తాజాగా ఉంటాయి. గాలి చొరబడని డబ్బాలు, జిప్‌లాక్ పౌచ్‌లను రిఫ్రిజిరేటర్‌లో పెడితే మరిన్ని రోజులు బిస్కెట్లు తాజాగా ఉంటాయి. అనుకో కుండా సరిగా నిల్వచేయనప్పుడు మెత్తబడిన కుకీలను అవెన్ లేదా ఎయిర్‌ఫ్రైయర్‌లో ఉంచి వేడిచేస్తే మళ్లీ క్రిస్పీగా మారతాయి, వీటిని కూడా నిల్వచేసుకోవచ్చు.





# టమాటాలు ఫ్రిజ్‌లో

సాధారణంగా టమాటాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండవు. ఫ్రిజ్‌లో పెడితే కనీసం ఓ వారం అయినా వాడుకోవచ్చు. అందులో అయితే కనీసం నాలుగురోజుల వరకు పాడవ్వకుండా కాపాడుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఇలా ఫ్రిజ్‌లో పెట్టడం అస్సలు మంచిది కాదంటున్నారు శాస్త్రవేత్తలు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫ్రిజ్‌లో పెట్టొదని హెచ్చరిస్తున్నారు కూడా. ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఏం జరుగుతుందో దాని వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో సవివరంగా వెల్లడించారు.

**ఎందుకు పెట్టకూడదంటే..**

ఫ్రిజ్‌లో పెడితే టమాటాలు ముందుగా వాటికుండే సహజసిద్ధమైన రుచిని కోల్పోతాయని చెబుతున్నారు పరిశోధకులు. 39 డిగ్రీల చల్లటి ఉష్ణోగ్రతలో ఉన్న టమాటాల్లో వాటికి సహజంగా ఉండే వాసన ఎలా కోల్పోతుంది పరిశోధనలో వెల్లడైంది. ఒకటి రెండు రోజులు ఫ్రిజ్‌లో ఉంటే పర్లేదు గానీ చాలా రోజులు ఫ్రిజ్‌లో ఉంటే మాత్రం టమాటకు ఉన్న సహజ లక్షణం కోల్పోతుందని చెప్పారు. అలాగే దాని డీఎన్ఏ మిథైల్ సంశ్లేషణలో మార్పులు వస్తాయని అన్నారు. మిథైలేషన్ అనేది మిథైల్ సమూహంగా పిలిచే అణువుల సమూహం. జీవి డీఎన్ఏకి అనుగుణంగా పనితీరును మార్చే ప్రక్రియ ఇది కీలకం. జన్యు వ్యక్తీకరణను నియంత్రించడంలో మిథైలేషన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది



సక్రమంగా లేకపోతే అసాధారణ వ్యాధుల వచ్చేందుకు దారితీస్తుంది. ఎప్పుడైతే సుదీర్ఘకాలం రిఫ్రిజిరేటర్‌లో టమోటాలు ఉంచుతామో వాటి లోపల ఉన్న జెల్లీ విరిగిపోతుంది. దీని కారణంగా ఇది మృదువుగా మారుతుంది. ఒకరకంగా చెప్పాలంటే లోపలంతా జ్యూసీగా అయిపోతుంది. దీన్ని ఆహారంగా తీసుకోవడం అంత మంచిది కాదు. టమాటాలు పండినప్పుడు ఇథిలిన్‌ను విడుదల చేస్తాయి. ఐతే ఫ్రిజ్‌లోని చల్లదనం కారణంగా టమాటాల్లో ఇథిలిన్ ఉత్పత్తిని నిలిచిపోతుంది.. దీంతో టమాటాలు రుచిని కోల్పోయి పుల్లగా మారిపోతాయి. అందువల్ల వాటిని ఎల్లప్పుడూ గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడమే మంచిది. టమాటాలు పండినప్పుడు ఇథిలిన్‌ను విడుదల చేస్తాయి. ఐతే రిఫ్రిజిరేటర్‌లోని చల్లదనం ఈ ఇథిలీన్ ఉత్పత్తిని నిలిపేస్తుంది. ఇది టమోటాలు రుచిని కోల్పోవడానికి లేదా పుల్లగా మారడానికి కారణమవుతుంది. కాబట్టి టమోటాలు ఎల్లప్పుడూ గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడమే మంచిదని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. సుదీర్ఘకాలం ఫ్రిజ్‌లో ఉన్న టమాటాలు విషంతో సమానమని వాడకపోవడమే వంచిదని



# మేటి మహిళ.. టేలర్



టైమ్ మ్యాగజైన్ ముఖచిత్రంగా కనిపించడమే ఓ జీవితకాల విజయం, అతిగొప్ప అనుభవం. అదనంగా 'ఈ ఏటి మేటి వ్యక్తి'గా గుర్తిస్తే.. చెప్పేదేముంది? ఆ అరుదైన ఖ్యాతిని దక్కించుకున్నారు ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్. తన పన్నెండో ఏట అనుకోకుండా సంగీత ప్రపంచంలో అడుగుపెట్టిన టేలర్%ా% ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఆమె గాత్రానికి లోకమంతా దాసోహమంది. అందుకు తాజా సాక్ష్యం.. టేలర్ ఈ ఏడాది మొదలుపెట్టిన 'ఎరాస్ టూర్'. ఈ యాత్రలో అడ్వాన్స్ టికెట్లే 100 మిలియన్ డాలర్లను సంపాదించి పెట్టాయి. టేలర్‌ను 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా గుర్తిస్తూ రాసిన వ్యాసంలో టైమ్ పత్రిక 'తన చరిత్రను తానే లిఖించుకున్న అరుదైన వ్యక్తి టేలర్' అని కీర్తించింది. 'ఎరాస్ టూర్' సాధారణ కచేరీ కాదు. కొన్ని గంటల పాటు ప్రేక్షకులకు

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710